


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 238 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ బుధవారం 25 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# ఓటుకు నోటు కేసులో
# రేవంత్ రెడ్డికి బిగ్ షాక్!



**అక్షరవిజేత ,హైదరాబాద్ :** ఓటుకు నోటు అంశం తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు అప్పటి టీడీపీ నేత రేవంత్ రెడ్డి డబ్బులు ఎర చూపారని ఆరోపణలు వచ్చాయి. దానిపై వీడియోలు పెద్ద ఎత్తున వైరల్ అయ్యాయి. దాంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేయడంతోపాటు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అనంతరం జైలుకు తరలించగా.. బెయిల్‌పై తిరిగి వచ్చారు.

అయితే.. ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసే క్రమంలో రేవంత్ వద్ద రూ.50 లక్షలతో కూడిన బ్యాగు ఉంది. అంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడడంతో వెంటనే ఏసీబీ అధికారులు ఈడీకి రెఫర్ చేశారు. ఆ తదుపరి ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఓటుకు నోటు కేసులో ఏసీబీతోపాటు ఈడీ కూడా విచారణ నడిపిస్తున్నాయి. ఈ కేసులో మరో నిందితుడు అయిన జెరూసలెం మత్తయ్య ఒక్కరే ఇటు ఏసీబీ, అటు ఈడీ కేసులో విచారణకు హాజరవుతున్నారు. మిగితా ఎవరూ అటెండ్ అవ్వడం లేదు. నిత్యం విచారణ నుంచి మినహాయింపు కోరుతూ వస్తున్నారు. ఈ రోజు కూడా జరిగిన విచారణకు కేవలం మత్తయ్య ఒక్కరే హాజరయ్యారు. రేవంత్ రెడ్డి, ఉదయ్ సింహ, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ విచారణ నిమిత్తం కోర్టుకు రాలేదు. దీంతో నాంపల్లి కోర్టు ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

దీంతో వారందరికీ నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఈరోజు విచారణ వరకు మినహాయింపు ఇస్తున్నామని, తదుపరి విచారణకు తప్పకుండా హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసింది. వచ్చేనెల 16వ తేదీకి విచారణ వాయిదా వేయగా.. ఆ రోజు ముఖ్యమంత్రి రేవంత్ సహా మిగితా నిందితులు తప్పకుండా కోర్టుకు రావాలని స్పష్టం చేసింది.

గతంలో ఏసీబీ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల ఆ కేసులో న్యాయస్థానం తీర్పునిచ్చింది. వేరే రాష్ట్రానికి బదిలీ చేసేందుకు అంగీకరించలేదు. మరోవైపు.. ఈ కేసులో ఎలాంటి జోక్యం చేసుకోవద్దని రేవంత్ రెడ్డికి సూచించింది. తాజాగా.. నాంపల్లి కోర్టు ఆదేశాలతో వచ్చేనెల 16న రేవంత్ రెడ్డితోపాటు మిగితా నిందితులు కోర్టుకు హాజరవుతారా లేదా అని ఉత్కంఠ కనిపిస్తోంది. ఒకవేళ హాజరైతే కోర్టు ఎలాంటి తీర్పునిస్తుందని అందరిలోనూ టెన్షన్ వాతావరణం నెలకొంది.

## మూసీతోపాటు ఆక్రమిత చెరువులు..
## నాలాలపై నివసించే అర్హులకు భరోసా కల్పించాలి

**– అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం**



**అక్షరవిజేత హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే అర్హులైన పేదల వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అర్హులైన పేదలకు భరోసా కల్పించేందుకు తప్పకుండా ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదని, వారికి డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించడం గానీ, ఇతర ప్రత్యామ్నాయం గానీ చూపాలని ఆదేశించారు.

జూబ్లీ హిల్స్‌లో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, హైదరాబాద్ మెట్రో రైలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాల్సిన అవశ్యకతను గుర్తు చేశారు.

ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందులో భాగంగా సిటీలో ఉన్న అన్ని చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలన్నింటినీ గుర్తించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలని చెప్పారు. హైదరాబాద్ సిటీలో అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రతీ చెరువు, నాలాల ఆక్రమణల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని ఆదేశించారు. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు నష్టం జరగకుండా ప్రభుత్వం చేపట్టే చర్యలుండాలని అప్రమత్తం చేశారు.

ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఎయిర్ పోర్ట్ టూ ఫ్యూచర్ సిటీ మెట్రో రూట్**

ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఏర్పాటు విషయమై పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఓల్డ్ సిటీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలని చెప్పారు. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులుంటే అధికారులు వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలని సూచించారు. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్టతో పాటు మెట్రో విస్తరణకు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. దసరాలోపు మెట్రో విస్తరణ రూట్ కు సంబంధించి పూర్తిస్థాయి డీపీఆర్ ను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని సీఎం చెప్పారు.

## సాగు నీరు అందించాలని
## రోడ్డుపై రైతుల ఆందోళన..

**దెబ్బకు దిగొచ్చిన అధికారులు**



**అక్షరవిజేత బజార్‌హత్నూర్, :** వ్యవసాయానికి సాగు నీరు అందించాలని రైతులు రోడ్డుకు కట్టెలు అడ్డుగా పెట్టి నిరసన తెలిపారు. రైతుల ఆందోళనతో దెబ్బకు దిగివచ్చిన అధికారులు నీటిని విడుదుల చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామ రైతులు సాగు నీరును అందించాలని నిరసన తెలిపారు. గిర్నూర్ గ్రామ సమీపంలోని ఆర్అండ్‌బీ ప్రధాన రహదారైన ఇచ్చోడ-సోనాల రోడ్డుపై మంగళవారం దాదాపు వందకుపైగా మంది రైతులు కాలువల ద్వారా సాటిని విడుదల చేయాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పదిహేను రోజులుగా వర్షాలు పడకపోవడంతో చేతికొచ్చిన పత్తి ఎండి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బజార్‌హత్నూర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు సాగు నీటిని విడు దల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో రెండు గంటలపాటు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయా యి. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ ఏఈ తిరుపతి ఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి వెంటనే కాలువల్లోకి నీటిని విడుదల చేశారు. ఈ ఆందోళనలో పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, రైతులు ఉప్పు సాయి, చట్ల మధూకర్, కొడిమేల చిన్నయ్య పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

-కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ నాయకులకు లేదు

-10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ప్రభుత్వం ఆగం చేశారు

-గతంలో బి ఆర్ ఎస్ నాయకులకు ప్రభుత్వ హాస్పిటల్స్ గుర్తుకు రాలేదు

-స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిగుర్లపల్లి బందయ్య, ఎండి జమీరోద్దీన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** విజన్ ఉన్న నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడుపల్లీ గ్రామ నివాసి చిగుర్లపల్లి బందయ్య, ఎండి జమీరోద్దీన్ లు అన్నారు. మంగళవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని గుడు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిగుర్లపల్లి బందయ్య అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ నాయకులకు లేదని అన్నారు. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ప్రభుత్వం ఆగం ఆగం చేసిందని ధ్వజమెత్తారు. గతంలో బి ఆర్ ఎస్ నాయకులకు ప్రభుత్వ హాస్పిటల్స్ అయినా గాంధీ, ఉస్మానియా గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొందరు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వారి రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీలోనే మొదలైందని, ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వీడి ప్రస్తుతం బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన కొందరు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇకముందు కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడే సమయంలో నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,వికారాబాద్ జిల్లాకు చెందిన వారు కావడం వికారాబాద్ జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కలిసి వికారాబాద్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారనీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డాక్టర్ బి.అనురాధ ఐపిఎస్



**అక్షర విజేత సిద్దిపేట** పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించాలి. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి. లోక్ అదాలత్ లో సాధ్యమైనంత ఎక్కువ పరిష్కరించాలి. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మూలించాలి. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని ?సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ సూచించారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల గురించి మరియు ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని తెలిపారు. గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు .ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల యొక్క సాధక బాధకాలు తెలుసుకోవాలని సూచించారు. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. నూతన చట్టాల గురించి గ్రామాలలో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు సిబ్బంది యొక్క సాధక బాధలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు.స్కూళ్లు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలు గురించి సంబంధిత వ్యాపారులు ప్రజాప్రతినిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి, మరియు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహించే సిబ్బంది గురించి అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేశారు ప్రతి సమాచారాన్ని ఆన్లైన్ చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో డాటా ను ఏ రోజు కా రోజు అప్డేట్ చేయాలని సూచించారు.

మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా డిస్పోజల్ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.

చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్లో పచ్చదనం పరిశుభ్రతతో చాలా బాగున్నాయని ఇరువురు ఎస్ఐలను సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్,చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, పోలీస్ స్టేషన్లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ప్రకృతి వనం పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న పట్టణ ప్రకృతి వనాన్ని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ మంగళవారం సిబ్బంది, అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్న చెత్తా, చెదారాన్ని తొలగించి ప్రకృతి వనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పట్టణంలోని పలు వార్డులలో తిరుగుతూ అశ్విత్ కుమార్ పారిశుధ్య పనులను పరిశీలించారు.



# నడక ఆరోగ్యానికి మంచిది పట్టణ పరిశుభ్రత మనందరికీ మంచిది




**అక్షర విజేత సిద్దిపేట** స్వచ్ఛతా హి సేవాలో భాగంగా కోమటి చెరువు పైన కమిషనర్ అశ్రిత్ కుమార్ మరియు మార్నింగ్ వాకర్స్,మున్సిపల్ సిబ్బంది చెత్తను తొలగించటం జరిగింది. ప్రతి ఒక్కరూ చీపుర్లు పట్టి కట్టపై నడుస్తూ చెత్తను, ఎండుటాకులు,పేపర్ లను ఊడ్చి చెత్తను తొలగించటం జరిగింది.నడకదారి పైన అక్కడ మొలిచిన పిచ్చి మొక్కలు తొలగించారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఉదయం నడక ద్వారా మన ఆరోగ్యాన్ని ఎలా మెరుగు పరుచుకుంటున్నామో ప్రతి రోజూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు స్వచ్ఛతను పాటిద్దాం అన్నారు.నడక మన ఆరోగ్యానికి మంచిదని పట్టణ పరిశుభ్రత మనందరికీ మంచిదన్నారు. ఎక్కువ చెత్తను తొలగించిన వారికి స్ట్రాబెర్రీ మొక్కను అందచేయటం జరిగింది. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు,మార్నింగ్ వాకర్స్, ఐ టి సి. డబ్ల్యూ ఓ డబ్ల్యూ ఈ వారు తదితరులు పాల్గొన్నారు.

# 26న తెలంగాణా ఉద్యమ నేత కోదండరాం కి సన్మానం కార్యక్రమం.



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో భవన్ లో సిద్దిపేట జిల్లా ఉద్యమకారుల ఆధ్వర్యంలో అందరూ సమావేశమై తెలంగాణ ఉద్యమ సూర్యుడు, ఉద్యమ సేనాని, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా ఉండి,తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటులో కీలకంగా పనిచేసిన ప్రొఫెసర్ కోదండరాం కి యం ల్ సి పదవి రావడం సంతోషకారం అని అన్నారు. నూతన యం ల్ సి గా ప్రమాణ స్వీకారం. పొందిన కోదండరాం కి ఈ నెల 26వ తారీకు గురువారం రోజున సాయంత్రం ఐదు గంటలకు ఎన్జీవో భవన్ లో సిద్దిపేట జిల్లా ఉద్యమకారులచే ఆత్మీయ సభను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి సిద్దిపేట జిల్లా ఉద్యమకారులు, కార్మికులు,కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు, కళాకారులు, విద్యార్థి, నిరుద్యోగులు,సబ్బండ వర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆత్మీయ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు పెద్దిరాజు, విక్రం రెడ్డి, అందే ప్రవీణ్, కొండి మల్లారెడ్డి, కనక చంద్రం, శ్రద్ధానందం, చంద్రబాను, మధుసూదన్ రెడ్డి, రాజు, కీసర స్వామి, శ్రీహరి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆర్మీలో చేరాలి - సన్మార్గంలో నడవాలి

- తొగుట సీఐ లతీఫ్
- ఎల్కల్‌లో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ సదస్సు



**అక్షర విజేత, రాయపోల్:** రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో సోమవారం రాత్రి ఆజాద్ డిఫెన్స్ అకాడమి, గజ్వేల్ ఆధ్వర్యంలో "పదో తరగతి ఉత్తీర్ణులైతే ప్రభుత్వ ఉద్యోగం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తొగుట సీఐ లతీఫ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అగ్నిపథ్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని చెడు అలవాట్లు, చెడు స్నేహాలను వదిలి సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఆర్మీ లో చేరితే శారీరక దృఢత్వం లభించడంతో పాటు మానసికంగా సంతృప్తి పొందుతారని తెలిపారు. యువతచెడు మార్గంలో వెళ్లకుండా, సన్మార్గంలో వెళ్లడానికి ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసిన ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్, రిటైర్డ్ ఆర్మీ నీల చంద్రం( అనాజీపూర్ )ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ఏఎస్ఐ అమృత్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత సిద్దిపేట** మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం మరియు చట్ట ప్రకారం నేరం. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.

రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ ఎలా ఉంటాయి, ఎలా పాటించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్ చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ గీతాదేవి, అధ్యాపకులు, ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది జగదీశ్వర్, అఖిల్, సలీమ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గుండా రాజకీయాలను బి ఆర్ ఎస్ వి తీవ్రంగా ఖండిస్తుంది



**అక్షర విజేత,నంగునూర్:-**
బి ఆర్ ఎస్ వి సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు పయ్యావుల శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కూడా ఎట్లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు, ఎప్పుడు చూడు మరి డైవర్ట్ పాలిటిక్స్ మాత్రమే ఎంకరేజ్ చేస్తా ఉంది. బిఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డికి సిగ్గుచేటు. ఈ రాష్ట్రంలో అభివృద్ధి చేయకపోగా, మరి దాడులు మాత్రం ఆగడం లేదు. ఈరోజుకి పూర్తిస్థాయిలో రుణమాఫీ రానటువంటి పరిస్థితి, ఈ రుణమాఫీ చేస్తున్నటువంటి క్రమంలోనే రైతులను తప్పుదోవ పట్టించేందుకు హైడ్రా అనే పేరుతో పేదల ఇల్లు కొలుస్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మరి నీ అన్నకేమో ఒక చట్టం, మరి పేద ప్రజలకు ఒక చట్టం అని పయ్యావుల శ్యామ్ యాదవ్ అన్నారు. అంతే కాకుండా ఇంకో నాలుగు రోజులు అయితే వర్షాకాలం కూడా ముగిస్తున్నటువంటి పరిస్థితి. ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా అందినటువంటి పరిస్థితి, కెసిఆర్ గారి బిఆర్ఎస్ పార్టీ హయంలో రైతులకు వెన్నంటే ఉండి అన్ని పథకాలు అందించినటువంటి పరిస్థితి. కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గమైనటువంటి పనులు చేస్తా ఉంది. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారు. ఈ రాష్ట్రంలో అంతే కాకుండా విద్యారంగాన్ని కూడా పూర్తిస్థాయిలో విస్మరిస్తా ఉంది. ఇప్పటివరకు విద్యార్థులకు హాస్టల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో విఫలమైంది. ఇప్పటికైనా డైవర్ట్ రాజకీయాలు మానుకొని మరి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పేద ప్రజలకు,రైతులకు, విద్యార్థులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి ప్రజా సంక్షేమం దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆ విధంగా అడుగులు వేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజక వర్గ జనరల్ సెక్రటరీ పడిగే ప్రశాంత్ ముదిరాజ్, నంగునూరు మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు గోవిందారం రవి, అదేవిధంగా నారాయణరావుపేట విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆకుల సతీష్ , సిద్దిపేట పట్టణ అధికార ప్రతినిధి మెరుగు మాధవ్, రూరల్ మండలం కార్యదర్శి పిట్ల వంశీ. సిద్దిపేట టౌన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు లు పాల్గొన్నారు.

# గోమారంలో తోపులాట జరిగింది తప్ప ఎవరూ కొట్టుకోలేదు

-నర్సాపూర్ లో మైనంపల్లి హనుమంతరావు ప్రెస్ మీట్

-నమస్తే తెలంగాణ చాట భారతం రాసిందని అదొక సమస్యనా అని విమర్శ

-వల్గర్ లాంగ్వేజ్ మాట్లాడడం రాజకీయాలకు శ్రేయస్కరం కాదని హిత బోధ

-ఖమ్మం రైస్ మిల్లర్ల వద్ద డబ్బులు వసూలు చేసి మీటింగ్ పెట్టారని ఘాటైన విమర్శ



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నర్సాపూర్ నియోజకవర్గం గోమారంలో జరిగిన సంఘటన పై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. మంగళవారం నాడు మాజి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు నర్సాపూర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి బిఅరెస్ పార్టీ పది సంవత్సరాలలో చేసిన అరాచకాలపై పోరాటం చేసి బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడని చమత్కరించారు. రాష్ట్ర నలుమూలల తిరిగి బిఆర్ఎస్ పార్టీని కోలుకోలేని పరిస్థితికి తీసుకొచ్చాడని మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. గత రెండు రోజుల క్రితం శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో జరిగిన వినాయక నిమజ్జనంలో ఎలాంటి గొడవ జరగలేదని, ఇరు పార్టీల నాయకులు కార్యకర్తల మధ్య తోపులాట మాత్రమే జరిగిందని ఆయన అన్నారు. ఈ చిన్న విషయాన్ని కొన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన మీడియా భూతద్దంలో పెట్టి చూపిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అలాంటి యూట్యూబ్ ఛానల్స్ కి, రాజకీయ పార్టీల తొత్తు చానల్స్ కి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఇకపోతే సిద్దిపేటలో హరీష్ రావు, సిరిసిల్లలో కేటీఆర్ బావ బామ్మర్దులు జాగ్రత్త ఉండాలని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి పైన లేని పోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగబడితే బావ బామ్మర్ది బజార్లలో తిరగలేరని ఆయన హెచ్చరించారు. నిన్న హైదరాబాదులో హరీష్ రావు మాట్లాడిన సందర్భంలో వల్గర్ లాంగ్వేజ్ మాట్లాడారని అలాంటి మాటలు మాట్లాడడం రాజకీయ నాయకులకు శ్రేయస్కరం కాదని ఆయన హిత బోధ చేశారు. గోమారంలో జరిగిన చిన్న విషయాన్ని రాష్ట్ర మొత్తం మారు మోగే విధంగా మీడియా టిఆర్ఎస్ పార్టీకి సహకరించిందని పరోక్షంగా అన్నారు. నమస్తే తెలంగాణ పేపర్ ఫ్రంట్ పేజీలో చాట భారతం రాసిందని అదొక సమస్యనా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో పెట్టి పెద్ద సమస్యగా చేయాలని చూస్తున్నారని విమర్శించించారు. హరీష్ రావు కి చెప్తున్నా అరేయ్ హరీష్ రావు చిన్న విషయానికి గోమారం కి వచ్చే అవసరమా అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మాధవరెడ్డి ఎవరయ్యా నీ పార్టీలో పనిచేసి నిన్నటిదాకా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా చేశాడు కదా, సుధీర్ రెడ్డి ఏమో బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షునిగా పనిచేశాడు కదా వీరిద్దరు పార్టీ మారగానే గూండాలు గా అయిపోయారా ఏం మాట్లాడుతున్నావ్ అని ప్రశ్నించారు. నర్సాపూర్ ఏరియా ఫీస్ ఫుల్ గా ఉంది రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ సహకరించిందని అన్నారు. సిద్దిపేటలో గత 40 సంవత్సరాలుగా వారే పరిపాలిస్తున్నారని తాను సిద్దిపేట మీద దృష్టి పెట్టానని ఆయన అన్నారు. ఇలాగే కొనసాగితే బావా, బామ్మర్దుల ను టార్గెట్ చేయ వలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పడవ మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని, ఇంకో ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తామంటే బిఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ అయిపోతుందని ఆయన చమత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్టార్ట్ చేసినమా లేదా అని ప్రశ్నించారు. అందులో ఏదైనా సమస్య ఎదురైతే ప్రశ్నించేది మీరే కదా అని ఆయన అన్నారు. చిన్న మండలాలు ,చిన్న జిల్లాలు చేశారు ఎక్కడికి అక్కడ లీడర్లను అనుగదొక్కే ప్రయత్నం చేసింది మీరే కాదా అని ప్రశ్నించారు., ఖమ్మం లో ఉన్న లీడర్లు ఇద్దరు కష్టపడ్డారు రా బై నువ్వు ఖమ్మం పోయినప్పుడు రైస్ మిల్లర్ దగ్గర డబ్బులు వసూలు చేసి మీటింగ్ పెట్టిన పరిస్థితి మీది అని ఘాటుగా విమర్శించారు. ఖమ్మంలో మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో ఇద్దరి పెత్తనం అంటావ్, అటు నల్గొండలో పోతే కోమటిరెడ్డి బ్రదర్స్ పెత్తనం సాగిస్తున్నారు అంటావు, అరే మీ కుటుంబమే కదరా బై నాయకులను చీల్చింది అని విమర్శించారు. దానం నాగేందర్ దీనికి ఉదాహరణ అని ఆయన అన్నారు. దానం నాగేందర్ తాను అన్నదమ్ముల్లాగా ఏ పార్టీలో ఉన్నా కలిసిమెలిసి పనిచేస్తాం కలిసే ఉంటాం, మదన్ రెడ్డి ని తండ్రి లాగా భావిస్తాం అని చెప్పారు. రాహుల్ గాంధీని ఒక వెధవ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నాడు వారి ఫ్యామిలీ చేసిన త్యాగం మరువ లేనిదని తెలియజేశారు. ప్రియాంక గాంధీ , సోనియాగాంధీ వారెప్పుడో ప్రధాని కావాలనుకుంటే అయ్యేవారని అలాంటి పదవులను తృణప్రాయంగా వదిలిపెట్టిన ఫ్యామిలీ అది అని ఆయన తెలిపారు. ఇప్పటికైనా లేనిపోని ఆరోపణలు చేయకుండా ప్రజా సమస్యల మీద కార్యక్రమాలు చేసుకోవాలని ఆయన హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర..ఆత్మీయ పరామర్శ,

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** గండ్రవీరాభిమాని, మొగుళ్ళపల్లి మండలం,పాత ఇస్సీపేట గ్రామ వాస్తవ్యులు జన్నే రాజు కుమార్తె కీఎశేఎ జన్నే సాయి శ్రీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసి, జన్నే రాజుకి ధైర్యం చెప్పిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ...

వారి వెంట బి అర్ ఎస్ మండల పార్టీ అద్యక్షుడు బల్గురి తిరుపతి రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రావు,గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్,గ్రామ శాఖ అద్యక్షుడు లక్ష్మయ్య,సీనియర్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి క్రీడలు

**- ప్రధానోపాధ్యాయులు విజయ్ పాల్ రెడ్డి**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జడ్పీహెచ్ఎస్ మొగుళ్ల పల్లి, ఆవరణలో 68వ పాఠశాల క్రీడా పోటీలు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి అధ్యక్షతన, నిర్వహించగా 14 మరియు 17 సంవత్సరాల బాల బాలికలకు కబడ్డీ కో-కో ,వాలీబాల్ లో సెలక్షన్స్ ఉంటాయని కన్వీనర్ గుండెల్లి రాజయ్య తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ పాల్ రెడ్డి, మండల విద్యాధికారి ప్రభాకర్ విద్యార్థులతో మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థిని విద్యార్థులకు, క్రమశిక్షణ, దేశభక్తి, సోదర భావం, నాయకత్వ లక్షణాలు, శారీరక మానసిక, మార్గదర్శ లక్షణాలు ఏర్పడతాయని, అందువల్ల ప్రతి విద్యార్థి ఆటలలో పాల్గొని తన శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలని, జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనిసూచించారు. విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి క్రీడలు ఉపయోగపడతాయని సూచించారు. గెలుపోటములు ముఖ్యం కాదని పాల్గొనవడమే ముఖ్యమని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , పిడి మరియు పి ఈ టి లు సురేష్ సందీప్, శ్రావణి, శ్రీనివాస్, అజయ్, కార్తీక్, వేల్పులరాజు, ఇంచర్ల రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మారావుపేటలో జీఎస్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం..

**– ముఖ్య అతిథిగా పాల్గొని క్యాంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో జీఎస్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఆరోగ్య స్థితిగతులపై టెస్ట్ లు చేయించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అలాంటి వాతావరణం కల్పించేందుకే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ కు డాక్టర్లు కంటి, బీపీ పరీక్షలు చేశారు. గ్రామంలోని సుమారు 250 మందికి డాక్టర్లు, సిబ్బంది కంటి పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ, బ్లడ్ శాంపిల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం



**అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్స్ వై. సంజీవ రెడ్డి మరియు డాక్టర్ జి.వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో, విద్యా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ – 2 పి.ఓ, డా. జి. వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు తో పాటు సామాజిక సేవలో భాగం కావడం ఎన్ఎస్ఎస్ తో సాధ్యం అని అలాగే ట్రాఫిక్ మేనేజ్మెంట్, ఆడపిల్లల భద్రత, స్పై కెమెరాల పట్ల జాగ్రత్తలపై అవగాహన, స్వచ్ఛభారత్ అనే అంశాల పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ యూనిట్ I & II ప్రోగ్రామ్ ఆఫీసర్ లు, ఐక్యుఏసి కో ఆర్డినేటర్ డా. జి. రమేష్ బాబు మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి

**– రాయపోల్ తహసీల్దార్ దివ్య**



**అక్షర విజేత, రాయపోల్:** రాయపోల్ మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఈనెల 25న పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ దివ్య తెలిపారు. సిద్ధిపేటలోని కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు పంపిణీ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# సంగెం మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు



**అక్షరవిజేత సంగెం** సంగెం మండలంలోని ముమ్మిడివరం ఎల్గూర్ స్టేషన్ కోత్తగూడెం గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సంగెం మండల సభ్యత్వ ప్రముఖ్ బిజెపి వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్ దేశం సంపూర్ణంగా అబివృద్ధి చేందలంటే బిజెపి లో చేరండి ప్రతి ఒక్కరూ భారత దేశ అభివృద్ధి కోరుకొని భారతీయ జనతా పార్టీలో చేరండి అని ప్రతి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు చేయాలన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి అభివృద్ధి చెందిన దేశంగా చేయాలనె లక్ష్యంతో మోడీ పనిచేస్తున్నారు. బిజెపి తోనే దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని దేశ రక్షణ కోసం బిజెపి పార్టీలో చేరండి సభ్యత్వం నమోదు కోసం 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం పొందాలని అన్నారు

ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు

లక్క శ్రీనివాస్ సతీష్ పరికీ స్వామి వాసం సురేష్ వడ్డి దేవేందర్ రెడ్డి రోట్టె రాంబాబు పాల్గొన్నారు

# మెడికల్ ఎగ్జిబిషన్ సందర్శించిన ప్రతిభా హై స్కూల్ విద్యార్థులు.

**-ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్, హనుమంత్ రెడ్డి..**



**అక్షర విజేత/మరికల్..** మహబూబ్నగర్ ఎస్వీఎస్ మెడికల్ కళాశాల, ఎందు ఏర్పాటు చేసిన మెడికల్ ఎగ్జిబిషన్ సందర్శించిన,మరికల్ ప్రతిభ హై స్కూల్ విద్యార్థులు,ఎప్పుడు తరగతి గదిలోనే ఉంటూ పుస్తకాలు చదువు తు జ్ఞానం రావాలంటే చాలా కష్టమే అని చెప్పవచ్చు, ఎంతసేపు ఉన్న ఆ పుస్తకాల్లో ఉన్న చదువును బట్టి పట్టడం తప్ప సొంతంగా ఆలోచించే విధంగా చేయదు!అనేది నిజం, కాబట్టే పాఠశాలల్లో అప్పుడప్పుడు విహారయాత్రలకు, సైన్స్ ఫెయిర్లకు, తీసుకొని వెళ్తూ ఉంటారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి, మంగళవారం తమ పాఠశాల విద్యార్థులకు ఎస్వీఎస్ కళాశాలలో ఏర్పాటుచేసిన మెడికల్ ఎగ్జిబిషన్కు తీసుకెళ్ళి విద్యార్థులకు ఒక చక్కటి అవగాహన కల్పించే విధంగా చేయడం చాలా గొప్ప విషయం, అక్కడ వెళ్లిన విద్యార్థులు మనిషి అవయవాలు, మనిషి యొక్క అస్తిపంజరం, మనిషి మృతదేహం, మనిషికి అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల వల్ల జరిగే ఆపరేషన్ విధానం, వాటికి ఉపయోగించే పరికరాలు, విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పించారు. మనిషి తల్లి గర్భంలో తొమ్మిది మాసాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాడు అనే విషయాన్ని కూడా క్షుణ్ణంగా వివరించారు. అనేక విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుని వాళ్ళల్లో ఉండే భయాన్ని కూడా కొంతవరకు తగ్గించుకునే విధంగా ఈ కార్యక్రమం బోధపడిందని విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో వాళ్లకు ఈ యొక్క అవగాహన చాలావరకు ఉపయోగపడుతుందని విద్యార్థులు భావించారు.ఇలా పాఠశాలలో యజమాన్యం విద్యార్థులకు ఇలాంటివి చూపించడం చాలా మంచిదని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ హనుమంత్ రెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అన్న ప్రసన్న



**అక్షరవిజేత బయ్యారం** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో పుట్టిన పిల్లల నుంచి మూడు సంవత్సరాల పిల్లల వరకు గుడ్లు,పాలు,బాలమృతం ఇస్తున్నారు.గర్భిణీ బాలింత తల్లులకు ఆరోగ్యకరమైన భోజనంతో పాటు వారికి పలు సూచనలు చేస్తున్న ముచ్చట తెలిసిందే.ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఉప్పలపాడు సెక్టార్ పరిధిలోగల వెంకట్రాంపురం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం సామూహిక శ్రీమంతాలు,అన్న ప్రసన్న కార్యక్రమం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి సెక్టర్ సూపర్వైజర్ సర్దార్ బి మాట్లాడుతూ...తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు పదార్థాలు పౌష్టికాహారం ఆవశ్యకతపై వివరించారు.కార్యక్రమంలో బయ్యారం పిఎహ్ సీ డాక్టర్ సాగర్,గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ లింగరాజు కార్యదర్శి చిరంజీవి సెక్టర్ పరిధిలోగల అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎం ఆశా వర్కర్లుపాల్గొన్నారు.

# పోషణ్ అభియాన్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**-అంగన్వాడి సెంటర్లలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తా**

**-అంగన్వాడీలలో లభించే పౌష్టికాహారం ప్రతి ఒక్కరికి అందజేయాలి**





**అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మరియు మహ్మద్ నగర్ మండల కేంద్రాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమంలోజుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం మరియు పోషకాహార లోపాలపై అవగహన కల్పించారు.పౌష్టిక ఆహారం లోపం వల్ల రక్త హీనత, జనన బరువు తగ్గుదల మొదలగు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని,ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఆహారంగా ఇవ్వాలని,తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహద పడతాయని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, శిశువులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహార పదార్థాలను సమయానికి అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు మరియు హెల్త్ వర్కర్లకు సూచించారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్లలో సిబ్బంది కొరత,మౌలిక సదుపాయల సమస్యలు గురించి తన దృష్టికి వచ్చిందని,త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

# కాంగ్రెస్ నాయకులు అశోక్ గౌడ్



**అక్షర విజేత,నంగునూర్:-** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించి వర్తింప చేస్తున్న ఘనత కాంగ్రెస్సర్కార్కుతగ్గుతుంది ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు పేర్కొన్నారు కారు ఆరు భాగంగా 500 సబ్సిడీ గ్యాస్ అందిస్తామని చేస్తామని ఇచ్చిన హామీని నెరవేస్తూపాలమాకుల గ్రామ పంచాయతీ పరిధిలో మంగళ వారం సబ్సిడీ పత్రాలను మహిళలకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్ స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో సరిత కార్యదర్శి అనిత ఫీల్డ్ అసిస్టెంట్ అంబటి శ్రీను మరియు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు రాములు ఐలయ్య చంద్రం మహేష్ బసవరాజ్ శీను మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మరిపెడలో చేపల వ్యాన్ బోల్తా చెల్లాచెదురుగా చాపలు

- చేపల లోడుతో వెళ్తున్న వ్యాన్ బోల్తా
- వ్యక్తి అడ్డు రావడంతో బండి బోల్తా చేపలు చల్ల చేదురు
- చేపలు చల్లచెదురు దొరికినోడికి దొరికినన్ని చాపలు



ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు



**అక్షర విజేత మరిపెడ:-** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలో మంగళవారం ఉదయం చేపల లోడుతో వెళ్తున్న వ్యాన్ ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది ఖమ్మం హైవే మీదుగా వరంగల్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి వీరారం గ్రామానికి చెందిన జిన్న అవిలయ్య వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే అక్కడున్న స్థానికులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు అయితే పక్కనే ఉన్న నాలుగు గిర్రల బండి మీద పడడంతో బండి పూర్తిగా డామేజ్ అయింది చేపల వ్యాన్ కింద పడడంతో అక్కడ ఉన్న స్థానికులు వ్యాన్ దగ్గరకు చేరుకుని చేపల కోసం ఎగబడి చేపలను ఏరుకున్నారు కానీ ఏ ఒక్కరు కూడా క్రింద పడిన బండిని పైకి లేపడానికి సహాయం చేయలేదు అని అక్కడున్న స్థానికులు చెబుతున్నారు కనీస మానవత్వం లేకుండా చేపల కోసం ఎగబడటం గాయపడిన వారిని వదిలేసి ఇలా చేయడం పట్ల సమాజంలో మానవత్వం అనేది లేకుండా పోతుంది అని ఇది చాలా బాధాకరం అని అక్కడ ఉన్న స్థానికులు చెబుతున్నారు సమాచారం తెలుసుకున్న రాజ్ కుమార్ గౌడ్ ఎస్ఐలు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# బదిలీపై వెళ్తున్న కార్మికులకు ఘనంగా సన్మానం

**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఖైరి గూడ ఓపెన్ కాస్ట్ గని నుంచి రామగుండం రివిజన్ కు బదిలీపై వెళ్తున్న ఈపీ ఫిట్టర్ టెక్నీషియన్ కార్మికులను ప్రాజెక్ట్ ఆఫీసర్ వీరన్న, ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ లు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇంతకాలం ఇక్కడ చాలా క్రమశిక్షణ పట్టుదలతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడం గర్వకారణమన్నారు. ఇప్పుడు వెళ్లే చోట కూడా ఇంతకన్నా రెట్టింపు పెరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారులు, సూపర్వైజర్లు, టెక్నీషియన్స్, జనరల్ మజ్దూర్ లు, ఫోర్ మెన్ కుమురయ్య, టెక్నీషియన్స్ సుబ్బారావు, ఆకుల రవి, ఈ శ్రీనివాస్, విజయ్ కుమార్, గంగయ్య, మజ్దూర్ యు చిన్నయ్య, రాము, రాయలింగు, వెంకటేష్, మల్లేష్, సమ్మయ్య, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఉత్సవాలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ టి .జీవన్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యత ప్రస్తుత సమాజంలో ఎన్ఎస్ఎస్ పాత్ర గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం ఎన్ఎస్ఎస్ థీమ్ "ప్లానెట్ టు ప్లాస్టిక్" అని , అలాగే విద్యార్థులు సమాజంలోకి వెళ్లి శ్రమ విలువను తెలుసుకోవాలి శ్రమ ను గౌరవించేటట్లుగా ఉండి సమాజానికి సేవ చేస్తూ, తమ భవిష్యత్తుని ఎలా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలో విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్. గట్టిగుండె. వెంకయ్య నాయుడు విద్యాసంస్థల్లోకి ఎందుకు ప్రవేశపెట్టారు , విద్యార్థులు ఎందుకు సమాజంలో సేవ చేయాలి అనే విషయాలన్నిటిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, సెత్రామ్, వరలక్ష్మి,మేఘమాల,సురేంద్రరెడ్డి, వెంకట రమణ, నరసింహారావు , వెంకన్న, లక్ష్మా, రవి మరియు నాన్ టీచింగ్ సిబ్బంది యాకూబ్, రమాదేవి ,కొమరయ్య, ఉప్పలయ్య విద్యార్థిని ,విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# టేక్మాల్ మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**అక్షరవిజేత,టేక్మాల్ :** భారతీయ జనతా పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా ప్రదాన కార్యదర్శి అనంత రావు కులకర్ణి ఆధ్వర్యంలో టేక్మాల్ మండలంలోని తంపులూర్ గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి బలం కార్యకర్తలు ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పార్టీ అభిమానుల చేత సభ్యత్వం నమోదు చేయించాలి. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ.ఇంతవరకు ఏ పార్టీకి కూడా లేని విధంగా సభ్యత్వ నమోదులో మనం ముందు న్నాం, ఆ రికార్డును మళ్ళీ పార్టీకి దక్కే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు .అనంతరం తంపులూరులో పార్టీ అభిమానుల చేత సభ్యత్వ నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జగదీశ్ పాటిల్,అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, ఎల్లుపేట రాజు, టేక్మాల్ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు, ఉపాధ్యక్షులు వడ్డె



రాములు,యువ మోర్చా అధ్యక్షులు పవన్, గిరిజన మోర్చా అధ్యక్షులు సేనాపతి, తంప్లూర్ బూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 36 మందికి

# 43'500 వేల రూపాయల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 36, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 36 మందికి ? 43,500/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు

# జంగిలి రమేష్ మృతి పార్టీకి తీరనిలోటు



**అక్షర విజేత,మంచిర్యాల ప్రతినిధి:** కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి జంగిలి రమేష్ మృతి పార్టీకి తీరని లోటని టీపీసీసీ రాష్ట్ర ప్రచార కన్వీనర్ నాతరి స్వామి, మండల అధ్యక్షుడు వేముల కృష్ణ అన్నారు. రమేష్ సొంత గ్రామం ధర్మారావుపేటలో రమేష్ భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. అనంతరం రమేష్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నిత్యం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ, చురుకైన పాత్ర పోషించే వారని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పార్వతి మల్లేశ్, బెల్లంపల్లి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోగె శ్రవణ్, మండల యువజన అధ్యక్షుడు కనుకుల రాకేష్, పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బాలు, సీనియర్ నాయకుడు శేఖర్ రావు, ఉత్తురి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు




**అక్షరవిజేత, దేవరకొండ** మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని తద్వారా సమాజంలో క్రియాశీల పాత్ర పోషించే అవకాశం కలుగుతుందని భవిష్యత్తులో మిమ్మల్ని ఉన్నతమైన స్థానంలో నిలపడానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పృథు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ వి. మకట్ లాల్ ,ఎస్కే ఆరిఫా అలాగే అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలుచేయాలి

**-పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షురాలు అఖిల**




**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్ యూ అర్థ శతబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు కామెర అఖిల మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు వారి హక్కులకై రాజి లేని పోరాటాలు చేసింది పీడీఎస్ యూ అని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ విద్యార్థులకు కూడా అమలుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్లెల నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం లేక చాలా ఇబ్బంది అవుతుందని పేర్కొన్నారు. కడుపునిండా భోజనం ఉంటేనే బాగా చదువుకుంటారని తెలిపారు.వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ విద్యార్థులకు కూడా అమలుపరచాలని లేదంటే పీడీఎస్ యూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మౌనిక, ప్రమోద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవో 25 ఉత్తర్వులను సవరించాలి

**-మరిపెడ మండల ఉపాధ్యాయ జేఏసి**



అక్షర విజేత మరిపెడ:- ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 25 ఉత్తర్వులను వెంటనే సవరించాలని మరిపెడ ఉపాధ్యాయ చేసిన నాయకులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయ పోస్టులను నిర్ణయించడం సబబు కాదని అన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో గుణాత్మక విద్యను పెంపొందించడానికి మరియు ఒకటి నుండి ఐదు తరగతులకు 18 సబ్జెక్టులు బోధించడం కోసం ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలి తప్ప కుదించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కీసర రమేష్ రెడ్డి,హేమ్లా, లింగాల మహేష్ గౌడ్,జనార్ధనచారి, మంగు హఫీజ్, కరుణాకర్,వెంకన్న,మంగిలాల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదు

**-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ 5 సంవత్సరాలలో నియోజకవర్గానికి చేసింది శూన్యం**

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమారును విమర్శించే స్థాయి ఆనందుకు లేదు**

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తాం**

**-వికారాబాద్ నియోజకవర్గ యువ నాయకుడు ఎంఏ ముస్తఫా(టిప్పు)**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ నియోజకవర్గ యువ నాయకుడు ఎంఏ ముస్తఫా (టిప్పు) అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ నియోజకవర్గ యువ నాయకుడు ముస్తఫా (టిప్పు) అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధులతో మాట్లాడుతూ, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ నియోజకవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. వికారాబాద్ జిల్లా కు చెందిన ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అనవసరమైన ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఘాటుగా స్పందించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ నియోజవర్గానికి అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేయలేదని అన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అసెంబ్లీ స్పీకర్ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఘాటుగా స్పందించారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించే పరిస్థితిలో లేమని ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఆరోపణలు చేసే స్థాయి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేయాలి

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు.**




అక్షర విజేత / పరకాల ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పతకం ద్వారా పరకాల నడికుడ మండలాల 24 గ్రామాలలో మంచినీటి సహాయకులకు ఏర్పాటు చేసిన నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ముఖ్యంగా స్వచ్ఛమైన మంచినీటిని సేవించాలని అందుకోసం గ్రామంలో మంచినీటి సహాయకులను గుర్తించి వారికి నాలుగు రోజుల శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని. అందరూ ఇట్టి శిక్షణ కార్యక్రమానికి తప్పని సరిగా హాజరు అయి గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేయాలని అన్నారు మొదటి రోజు శిక్షణలో బాగంగా హైదరాబాద్ రాజేంద్ర నగర్ లో శిక్షణ పొందిన కె చంద్రశేఖర్ పైపులైన్ లీకేజీ, రిపేర్ మరియు రిపబ్లిక్ మెంట్ లపై శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు.యస్.డిప్యూటీ.ఈ ఈ.మధుకుమార్ , ఏ.ఈ.ఈ రమణయ్య మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్ గ్రిడ్ ఏఈ నాగరాజు నడికుడ పరకాల మండలాలకు సంబందించిన మంచినీటి సహాయకులు హాజరైనారు

# శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మనోధైర్యం తెలిపి నేనున్నానని భరోసా కల్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు!

**-మైనంపల్లి హనుమంతరావు!!**





అక్షర విజేత ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని గోమారంలో జరిగిన సంఘటన పై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. మంగళవారం నాడు మాజి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు శివంపేటలోవిలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి బిఅరెస్ పార్టీ పది సంవత్సరాలలో చేసిన అరాచకాలపై పోరాటం చేసి బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడని చమత్కరించారు. రాష్ట్ర నలుమూలల తిరిగి బిఆర్ఎస్ పార్టీని కోలుకోలేని పరిస్థితికి తీసుకొచ్చాడని మైనంపల్లి హనుమంతరావు మండిపడ్డారు.గత రెండు రోజుల క్రితం శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో జరిగిన వినాయక నిమజ్జనంలో ఎలాంటి గొడవ జరగలేదని, ఇరు పార్టీల నాయకులు కార్యకర్తల మధ్య తోపులాట మాత్రమే జరిగిందని ఆయన అన్నారు. ఈ చిన్న విషయాన్ని కొన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన మీడియా భూతద్దంలో పెట్టి చూపిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అలాంటి యూట్యూబ్ ఛానల్స్ కి, రాజకీయ పార్టీల తొత్తు చానల్స్ కి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఇకపోతే సిద్దిపేటలో హరీష్ రావు, సిరిసిల్లలో కేటీఆర్ బావ బామ్మర్దులు జాగ్రత్త ఉండాలని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి పైన లేని పోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగబడితే బావ బామ్మర్ది బజార్లలో తిరగలేరని ఆయన హెచ్చరించారు. నిన్న హైదరాబాదులో హరీష్ రావు మాట్లాడిన సందర్భంలో వల్గర్ లాంగ్వేజ్ మాట్లాడారని అలాంటి మాటలు మాట్లాడడం రాజకీయ నాయకులకు శ్రేయస్కరం కాదని ఆయన హిత బోధ చేశారు. గోమారంలో జరిగిన చిన్న విషయాన్ని రాష్ట్ర మొత్తం మారు మోగే విధంగా మీడియా టిఆర్ఎస్ పార్టీకి సహకరించిందని పరొక్షంగా అన్నారు. నమస్తే తెలంగాణ పేపర్ ఫ్రంట్ పేజీలో చాట భారతం రాసిందని అదొక సమస్యనా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో పెట్టి పెద్ద సమస్యగా చేయాలని చూస్తున్నారని విమర్శించించారు. హరీష్ రావు కి చెప్తున్నా అరేయ్ హరీష్ రావు చిన్న విషయానికి గోమారం కి వచ్చే అవసరమా అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మాధవరెడ్డి ఎవరయ్యా నీ పార్టీలో పనిచేసి నిన్నటిదాకా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా చేశాడు కదా, సుధీర్ రెడ్డి ఏమో బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షునిగా పనిచేశాడు కదా వీరిద్దరు పార్టీ మారగానే గూండాలు గా అయిపోయారా ఏం మాట్లాడుతున్నావ్ అని ప్రశ్నించారు. నర్సాపూర్ ఏరియా ఫీస్ ఫుల్ గా ఉంది రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ సహకరించిందని అన్నారు. సిద్దిపేటలో గత 40 సంవత్సరాలుగా వారే పరిపాలిస్తున్నారని తాను సిద్దిపేట మీద దృష్టి పెట్టానని ఆయన అన్నారు. ఇలాగే కొనసాగితే బావా, బామ్మర్దుల ను టార్గెట్ చేయ వలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పడవ మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని, ఇంకో ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తామంటే బిఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ అయిపోతుందని ఆయన చమత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్టార్ట్ చేసినమా లేదా అని ప్రశ్నించారు. అందులో ఏదైనా సమస్య ఎదురైతే ప్రశ్నించేది మీరే కదా అని ఆయన అన్నారు. చిన్న మండలాలు ,చిన్న జిల్లాలు చేశారు ఎక్కడికి అక్కడ లీడర్లను అనుగదొక్కే ప్రయత్నం చేసింది మీరే కాదా అని ప్రశ్నించారు., ఖమ్మం లో ఉన్న లీడర్లు ఇద్దరు కష్టపడ్డారు రా బై నువ్వు ఖమ్మం పోయినప్పుడు రైస్ మిల్లర్ దగ్గర డబ్బులు వసూలు చేసి మీటింగ్ పెట్టిన పరిస్థితి మీది అని ఘాటుగా విమర్శించారు. ఖమ్మంలో మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో ఇద్దరి పెత్తనం అంటావ్, అటు నల్గొండలో పోతే కోమటిరెడ్డి బ్రదర్స్ పెత్తనం సాగిస్తున్నారు అంటావు, అరే మీ కుటుంబమే కదరా బై నాయకులను చీల్చింది అని విమర్శించారు. దానం నాగేందర్ దీనికి ఉదాహరణ అని ఆయన అన్నారు. దానం నాగేందర్ తాను అన్నదమ్ముల్లాగా ఏ పార్టీలో ఉన్నా కలిసిమెలిసి పనిచేస్తాం కలిసే ఉంటాం, మదన్ రెడ్డి ని తండ్రి లాగా భావిస్తాం అని చెప్పారు. రాహుల్ గాంధీని ఒక వెధవ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నాడు వారి ఫ్యామిలీ చేసిన త్యాగం మరువ లేనిదని తెలియజేశారు. ప్రియాంక గాంధీ , సోనియాగాంధీ వారెప్పుడో ప్రధాని కావాలనుకుంటే అయ్యేవారని అలాంటి పదవులను తృణప్రాయంగా వదిలిపెట్టిన ఫ్యామిలీ అది అని ఆయన తెలిపారు. ఇప్పటికైనా లేనిపోని ఆరోపణలు చేయకుండా ప్రజా సమస్యల మీద కార్యక్రమాలు చేసుకోవాలని ఆయన హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచిసుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా, గోమారం మాధవరెడ్డి, గోమారం సుధీర్ రెడ్డి,కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆలంఖాన్ గూడ, గాజుల గూడ, లక్ష్మారెడ్డి గూడా గ్రామాలలో బిజెపి సభ్యత్వం...

**-రాబోయే ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.**

**- మండల పార్టీ అధ్యక్షుడు బసగళ్ల రాములు గౌడ్.**



అక్షర విజేత, శంకర్‌పల్లి రాబోయే ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని శంకర్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బసగళ్ల రాములు గౌడ్ అన్నారు. మంగళవారం రోజున మండల పరిధిలోని ఆలంఖాన్ గూడ, గాజుల గూడ, లక్ష్మారెడ్డి గూడ గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వం కార్యక్రమాన్ని రాములు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ దేశంలో బిజెపిని అతి పెద్ద పార్టీగా చేయడమే సభ్యత్వ నమోదు ఉద్దేశ్యమన్నారు. దేశాన్ని వికసిత్ భారత్ గా మార్చడంలో ప్రతి కార్యకర్త ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు పరమేశ్వర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బండమీది వెంకటేష్, మాజీ సర్పంచ్ భోజి రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతోనే పుష్టికమైన ఆరోగ్యం

**-తెలంగాణ మిల్లెట్ మ్యాన్ వీరి శెట్టి**

**-పాల్వంచలో చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన టేక్మాల్**



అక్షరవిజేత,టేక్మాల్ : రైతులు చిరుధాన్యాలు పండించుకొని వాటిని ఆహారంగా తీసుకుంటే పుష్టికమైన ఆరోగ్యంతో జీవించవచ్చునని మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ది తెలంగాణ వీర్ శెట్టి సూచించారు మంగళవారం టేక్మాల్ మండలంలోని పాల్వంచ దత్తాత్రేయ దేవాలయంలో మండల రైతు సంఘం సీఈవో వెంకటేశం అధ్యక్షతన చిరుధాన్యాల సాగు విధానం దిగుబడి పలు అంశాలపై అవగాహన కల్పించారు. పాల్వంచలో సాగుచేసిన రైతులు సుభాష్ చాకలి సాయిలు ల కొర్ర పంటలను మిషన్లతో పట్టి వాటిని బియ్యం తయారు చేశారు అనంతరం వాటితో తినుబండారులను తయారుచేసి అందరికీ రుచి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉండాలంటే అన్నాన్ని పూర్తిగా తగ్గించి చిరుధాన్యాల ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. వాణిజ్య పంటలను తగ్గించి సమయానుకూలాన్ని బట్టి కొర్రలు రాగులు సజ్జలు వంటి పంటలను పండించి దిగుబడి పొందాలని సూచించారు. రైతులకు చిరుధాన్యాలు పండిస్తే ఉచితంగా విత్తన పంపిణీ చేస్తామని చెప్పారు. ఇందులో ఎఫ్ పి ఓ సంఘం చైర్మన్ మొగులయ్య , ఐ ఐ ఎం ఆర్ ప్రతినిధి రాం కిషోర్, పెద్దలు వీరప్ప, మధుసూదన్ రెడ్డి, హనుమంతు, దుర్గారెడ్డి రాములు సంగమేశ్వర్ రెడ్డి తదితరులతో పాటు సంఘం డైరెక్టర్లు బీరప్ప, పెంటయ్య, దత్తు, నర్సింలు, లక్ష్మీనారాయణ సుభాష్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

**-మీ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా..**

**-ప్రతి హామీని నెరవేరుస్తాం**

**-రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర సమావేశంలో..**

**పటాన్చెరు శాసనసభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి**



**అక్షర విజేత పటాన్చెరు** పల్లె నుండి పట్నం వరకు నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని పటాన్చెరు శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.
మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర కలిగిన రేషన్ డీలర్ల సంఘానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనా లాంటి మహమ్మారి మూలంగా లక్షలాదిమంది చనిపోయిన సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాఘనీయమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ డీలర్లు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామీల అమలుకు కృషి చేస్తానని తెలిపారు.

ముఖ్యంగా.. ఐదు వేల రూపాయల గౌరవ వేతనం, క్వింటాలకు 300 రూపాయల కమిషన్ అందించాలను కోరుతూ త్వరలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీలర్ల సంఘం అధ్యక్షులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని తెలిపారు. హామీల అమలు అనంతరం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రెండు లక్షల మందితో విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు చేస్తానని తెలిపారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు మాట్లాడుతూ.. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు, ప్రతి రేషన్ డీలర్ కు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్, ఎంఎల్ఎస్ పాయింటలో ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిలు, కరణం సమయంలో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు తిరిగి రేషన్ దుకాణాలు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు కృష్ణమూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వంభర్, వివిధ జిల్లాల నుండి సుమారు పదివేల మంది రేషన్ డీలర్లు హాజరయ్యారు.

# రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తుంది

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**అక్షర విజేత, మానకొండూరు:** రుణమాఫీ, రైతు భరోసాపై స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మవద్దు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన వడ్డీ మాఫీ పథకాన్ని ప్రస్తావించే ధైర్యం లేకే తమ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీపై అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై ఎమ్మెల్యే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిందని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి రుణమాఫీ చేయని వారికి ఈరోజు మా ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. మీ అబద్ధపు మాటలకు అవినీతి చేష్టలకు ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా మారకుండా అబద్ధపు మాటలతో పబ్బం గడుపుతున్నారని, కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారానే ఈరోజు మిడ్ మానేరు, అనంతగిరి, రంగనాయక సాగర్, కొండపోచమ్మ, మల్లన్న సాగర్, ప్రాజెక్టులకు నీళ్లు నింపడం జరిగిందని అన్నారు. కానీ మాజీ మంత్రి హరీష్ రావు కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు వచ్చాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఇకనైనా ఈ అబద్ధపు ప్రచారాలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# విద్యార్థులకు క్రీడా స్ఫూర్తి ఉండాలి ఎంపీపీ సత్యనారాయణ



**గోపాలపురం మండలం అక్షర విజేత,** విద్యార్థులకు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ సూచించారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి సెలక్షన్ ఉభయగోదావరి జిల్లా పరిషత్ హై స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోపాలపురం మండలం వాదాలగుంట గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ గ్రామ సర్పంచ్ జొన్నకూటి మనమ్మ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో మంచి నైపుణ్యత సాధించి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీరిక , ఆరోగ్యంతో పాటు, మానసిక ఉల్లాసంగా, ఉంటారని అన్నారు. జిల్లాస్థాయి క్రీడా కార్యక్రమం వాదలకుంట జరిగించడానికి కృషిచేసిన పి ఈ డి ఆచంట వెంకటేశ్వరరావు హెచ్ఎం విజయ కుమార్ అభినందించారు. క్రీడా ప్రాంగణం లో అండర్ 14,17 బాల మ్యారేజ్ బాలికలు సేపక్ సక్ర కోర్టును ప్రారంభించారు. ఈ క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ బహుమతులను అందజేశారు. సర్పంచ్ జొన్నకూటి మనమ్మ, జడ్పిటిసి కాకులపాటి లలిత విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు 25,000 రూపాయలు విలువచేసే కిట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాదాలకుంట గ్రామస్తులు ఎడ్లమూడి రమేష్ బాబు, కాకర్ల శ్రీరామ్, జాస్టర్ శ్రీనివాస్ చైర్మన్ వైస్ చైర్మన్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఐటిఐ లో స్పాట్ అడ్మిషన్లు

**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా వాజేడు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో 5 వ విడత స్పాట్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని వాజేడు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ పి శేఖర్ ప్రకటనలో తెలిపారు. మొదటి 4 విడతలలో సిట్ రాని వారు సంబందిత వెబ్సైటు ఐటిఐ తెలంగాణ గౌట్ ఇన్ లో తమ ఆప్షన్ లు నమోదు చేసుకోవాలన్నారు.ఈ నెల 23 వ తేది నుండి 28 సెప్టెంబర్ 2024 సంవత్సరం 11 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.25 సెప్టెంబర్ నుండి 28 సెప్టెంబర్ 2024 వాక్ ఇన్ అడ్మిషన్ మొదలుతుందని, రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వ ఐటిఐ లో ఎలక్ట్రిషియాన్, పిట్టర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, సివిల్, కోప ట్రేడ్లలో ఖాళీలు ఉన్నాయని,8297338888,8897520579 ఫోన్ నెంబర్ కు వివరాలకు సంప్రదించాలని తెలిపారు.



# బాధితుడిని పరామర్శించిన కోనేరు కోనప్ప



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ పట్టణంలోని కాపువాడకు చెందిన శంకర్ లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వారి ఇంటికి వెళ్లి అతడిని పరామర్శించారు. అనంతరం అతడిని అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు కౌన్సిలర్ పిర్సింగుల జైచందర్, తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ

**-జిల్లా వ్యవసాయ అధికారిని రాధిక**



**అక్షర విజేత కొండపాక** జిల్లా వ్యవసాయ అధికారి రాధిక మాట్లాడుతూ శిక్షణ పొందిన అధికారులు, తమ పరిది లోని రైతులకు తెలియ చేయాలి అని సూచించారు. నేల మరియు నీటి యొక్క సంరక్షణ,వాటర్ షెడ్ వల్ల జరిగే లాభాలు, సూక్ష్మ నీటి పారుదల పద్దతులు , డ్రిప్ ఇరిగేషన్, నీటి పారుదల పద్ధతులు డ్రిప్ ఇరిగేషన్ తుంపరనీటి వాడకం, , స్పింక్లర్స్, మినీ స్ప్రింక్లర్స్ , రెయిన్ గన్ వివిధ రకాలైన ఎరువులు డ్రిప్ ద్వారా అందించు విదానం, వరి లో శ్రీ పద్దతి, మొదలగు వాటిపై వాలంతరి సంస్థ వారు శిక్షణ ఇవ్వ నై నది .
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక . వాలంతరి సంస్థ అధికారి సునీత, అన్న పూర్ణ, డివిజన్ అదికారి బాబు నాయక్, మండల వ్యవసాయాధికారి గోవిందరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు షెల్టర్ టాయిలెట్ల నిర్మాణానికి స్థల పరిశీలన



**అక్షర విజేత కొండపాక** కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద బస్సు షెల్టర్ టాయిలెట్ల నిర్మాణం చేయడం కోసం అధికారులు మంగళవారం స్థల పరిశీలన చేశారు. గజ్వేల్ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి పలు అధికారులతో కలిసి వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద స్థలాలను పరిశీలించారు. త్వరలోనే ఇక్కడ బస్సు షెల్టర్ మూత్ర శాలల నిర్మాణం చేపట్టనున్నట్టు అయిన వివరించారు. స్థల పరిశీలన సందర్భంగా పక్కనే ఉన్న బిల్డింగ్ ఓనర్ అభ్యంతరం తెలిపారు. దీనిపైన డిపో మేనేజర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలో బస్ షెల్టర్ నిర్మిస్తామని నీ నీ స్థలం మాకు అవసరం లేదని ప్రభుత్వ స్థలంలోనే ఎవరు ఎన్ని అడ్డంకులు చెప్పిన ప్రజల సౌకర్యం కోసం నిర్మించి తీరుతామని ఈ విషయాన్ని రెవెన్యూ ఉన్నతాధికారులకు తెలియజేస్తానన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**అక్షర విజేత కొండపాక** కొండపాక గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఐదుగురు అనారోగ్యానికి గురికాగా ఆస్పత్రిలో చికిత్స పొందారు వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూర య్యాయి. వాటిని ఆయన అందజేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ తదితరులున్నారు.

## మోటార్ సైకిల్ ఢీ కొట్టిన డీసీఎం వ్యాన్



**అక్షర విజేత కొండపాక** రోడ్డు దాటుతున్న మోటార్ సైకిల్ ను డీసీఎం వ్యాను ఢీ కొట్టిన సంఘటన కొండపాక మండలం దుద్దెడలో మంగళవారం చోటుచేసుకుంది. దుద్దెడ గ్రామానికి చెందిన వడ్డెర మహేందర్ గ్రామం నుంచి మోటార్ సైకిల్ పై రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వైపు నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న డీసీఎం ఢీ కొట్టింది. దాంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. టోల్ ప్లాజా అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**-పంచాయతీ అధికారి దేవకీదేవి**




**అక్షర విజేత కొండపాక** పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి అన్నారు. కొండపాకలో మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి దోమలు రావన్నారు. అపరిశుభ్రతతో అనారోగ్యం పాలవుతామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడి పొడి చెత్త పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల మంచినీరు సహాయకులకు ట్రైనింగ్



**అక్షర విజేత కొండపాక** సిద్ధిపేట జిల్లా ఉమ్మడి కొండపాక మండల గ్రామాలలో మంచి నీరు సహాయకులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెండవ రోజు కొనసాగిన గేట్ వాల్స్ మరియు పైపులు లీకేజీలు అతకడం మరియు ఇంటి నల్లాల కలెక్షన్లు మీద శిక్షణ తరగతులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరిధర్ , మిషన్ భగీరథ డి ఈ ప్రవీణ్ కుమార్, గ్రిడ్ డి ఈ రాజు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భూపతి పాల్గొన్నారు.

## రేషనలైజేషన్ జీవో. 25 సవరించాలని నిరసన



**అక్షర విజేత నర్సింహులపేట** ప్రభుత్వ అసంబద్ధ రేషనలైజేషన్ జీవో 25 ను సవరించాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించిన నర్సింహుల పేట కాంప్లెక్స్ ఉపాధ్యాయ బృందం .

ఈ సందర్భాన్ని ఉద్దేశించి టిపిటిఎఫ్ నర్సింహులపేట మండల అధ్యక్షులు క్రాంతి కుమార్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జీవో.25 ని సవరించాలని, దీని వల్ల ప్రభుత్వ బడుల మనుగడ ప్రశ్నార్ధకం అవుతుంది అని అన్నారు. ప్రభుత్వ బడుల పై తల్లిదండ్రుల నమ్మకం పోతుంది.

ప్రభుత్వ ఈ చర్య వల్ల పాఠశాలలో విద్యార్ధులు తగ్గిపోతారు.కాబట్టి జీవో 25 ను వెంటనే సవరించటం లేదా రద్దు చేయాలని ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గారు డిమాండ్ చేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ రామ్మోహన్ రావు, శేఖర్, వేణుగోపాల్, శ్రీనివాస్, CHYL .నరసింహారావు, మంగిలాల్, రాగిణి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

### హత్నూర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

## ఘనంగా కొప్పు నర్సింలు 8 వ వర్ధంతి

**-హత్నూర మొదటి విలేఖరికి అశ్రు నివాళి తెలిపిన రాజకీయ నాయకులు**

**-కొప్పు నర్సింలు పత్రికా రంగానికి చేసిన సేవను గుర్తు చేసుకున్న తోటి విలేకరులు**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఆయన కలం పడితే ప్రభంజనం, ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం ఆయన పత్రికా రంగానికి చేసిన సేవలను ఎంతో మందికి ఆదర్శ ప్రాయమని పలువురు రాజకీయ నాయకులు అన్నారు. కొప్పు నర్సింలు సేవలను కొనసాగిస్తాం అంటూ 8 వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న తోటి విలేకరులు ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహిస్తూ తన కలం యొక్క పదునైన వార్తలతొ ప్రజలలో చైతన్య పరుస్తూ హత్నూర మండలనికి ఉన్న ఉద్యమ స్ఫూర్తి ని ప్రపంచానికి తెలిసేలా చేసాడు. కొప్పు నర్సింలు ఎంతో మంది విలేఖరులను తయారు చేశాడు అనడంలో అతిశయోక్తి కాదేమో ఇంతటి మహోన్నత వ్యక్తిని కోల్పోవడం హత్నూర ప్రజలకు తీరని లోటని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నర్సింలన్న ఆశయ సాధన కొరకు ఆయన తమకు నేర్పిన బాటలోనే పయనిస్తామని ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు శ్రీహరి, అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారెడ్డి, చీక్ మద్దూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, దౌల్తాబాద్ మాజీ ఎంపీటీసీ కొన్యాల ఇందిరా సతీష్, బిఆర్ఎస్ యువత మాజీ అధ్యక్షులు మధు, సారపోచయ్య, , సద్దాం, జర్నలిస్ట్ సంఘం జిల్లా నాయకులు మోత్కు ఆంజనేయులు గౌడ్, యాదగిరి, వరిగుంతం శంకర్ ,రావులకూరి వెంకటేశం గౌడ్, వంజరి ఆంజనేయులు, రమేష్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ గురించి సమీక్షా సమావేశం



**అక్షర విజేత సిద్దిపేట** రాజీమార్గం రాజ మార్గం. లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి. మంగళవారం రోజు సిద్దిపేట కమిషనర్ కార్యాలయంలో కోర్టు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ జాతీయ మెగా లోక్ అదాలత్ గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎక్కువ కేసులు రాజీ పడేటట్లు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్క సిడిఓ చాలెంజ్ తీసుకొని విధులు నిర్వహించాలని సూచించారు.లోక్ అదాలత్ లో రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాది మరియు ముద్దాయి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలి.

జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీపడి కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడ్డ దగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు.లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని తెలిపారు. పెండింగ్ ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్ ను ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు.

పెండింగ్ ఉన్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో కూడా సంబంధిత బాధితులను పిలిపించి కేసులు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు వెంటనే తీసుకోవాలని సూచించారు. జుడిషియల్ అధికారులతో లైజనింగ్ ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. లోక్ అదాలత్ లో సాధ్యమైనంతవరకు ఎక్కువ మొత్తంలో కేసులు డిస్పోజల్ పోయేటట్లు చూడాలని తెలిపారు. సమన్స్, వారెంట్స్ కేసులలో కోర్టులో జరిగే ప్రాసెస్ ప్రతిరోజు డాటా సి సి టి ఎన్ ఎస్ లో ఎంట్రీ చేయాలని సూచించారు.

నాలుగు రకాలుగా కేసులను డిస్పోజల్ చేయవచ్చు లోక్ అదాలత్ లో కాంప్రమైజ్, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవడం, కేసులలో అడ్మిషన్ చేయడం, పోలీస్ డిస్పోజల్ నాలుగు టార్గెట్గా పెట్టుకుని యుఐ కేసులు తగ్గించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫంక్షనల్ వర్టికల్ విధులు నిర్వహించే సిబ్బంది, సి సి టి ఎన్ ఎస్ డాటా ఎంట్రీ యొక్క ఫర్ఫార్మెన్స్ ను బట్టి, అప్రిసియేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ అప్రిసియేషన్ సర్టిఫికెట్ పొందే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

ప్రతి రోజూ క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలని, నేరస్తులకు పోక్సో, మర్డర్, రేప్, మరియు ఇతర గ్రీన్ కేసులలో నేరస్తులకు శిక్షలు పడేలా సాక్షులకు బ్రీఫింగ్ ఇవ్వాలని సూచించారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ యస్. మల్లారెడ్డి,సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ లోకేశ్వర్, కోర్టు విధులు నిర్వహించే సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి కల్తీ లడ్డూ ప్రసాదం పై హిందువులు ఆగ్రహం

**-హిందువుల మనోభావాలు దెబ్బతీశారంటూ**

**-తాండ్ర పట్టణంలో నిరసన ర్యాలీ**

**-నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులకు వినతి**





**అక్షర విజేత, తాండూరు** శ్రీవారి లడ్డూ వివాదంపై హిందువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేశారు.తాండూరు పట్టణంలోని హిందూవుల మనోభావాలు దెబ్బతీసిన వారిని వదలొద్దంటూ కదం తొక్కారు. మంగళవారం విశ్వహిందూ పరిషత్, హిందూ వాహిని, తెలంగాణ సాధూ పరిషత్, గీత సత్సంగ్ సేవా సమితిల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని భద్రేశ్వర చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభమయ్యింది.గాంధీ చౌక్, మర్రిచెట్టు కూడలి, నెహ్రూ గంజ్, ఇందిరా చౌరస్తా వరకు కొనసాగింది. ఇందిరా చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. అనంతరం పట్టణ పోలీస్టేషన్ కు చేరుకుని వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరమ పవిత్రమైన శ్రీవారి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు నెయ్యి వెళ్ళిందంటోంది.హిందువులు పెద్ద ఎత్తున నిరసనలు ఈ వివాదం సుప్రీంకోర్టు కూడా తాకింది గత పాలకుల వైఫల్యం అంటూ ఏపీ ప్రభుత్వం సైతం ఆవేశాలు వ్యక్తం చేసింది.

ఎంతో పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం కల్తీ నూనెలు కలిసి అపవిత్రం చేశారని,ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసాదంను కల్తీ చేసిన నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఇలాంటి సంఘటనలు జరగకుండా హిందూవులు ఐక్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సమితి, సంఘాల ప్రతినిధులు పట్లోళ్ల నర్సింలు, విజయలక్ష్మీ, రజనీకాంత్, చల్లా నారాయణ, దేవగారి రమేష్, బీజేపీ నాయకులు కృష్ణ ముదిరాజ్. నాగారం మల్లేశం, అంతారం కిరణ్. బంటారం భద్రేశ్వర్, అల్లంపల్లి శ్రీనివాస్, జుంటుపల్లి వెంకట్, తాండ్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాంచన్ నీ కాళ్లు మొక్కుతా అన్న ప్రజలే ఎర్ర జెండాను ఎగరేశారు




**-కమ్యూనిస్టులే దేశ ప్రజలకు అండ**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

అక్షర విజేత మరిపెడ:- తెలంగాణలో అయ్యా నీ బాంచన్ దొర నీ కాళ్ళ మొక్కుతా అన్న ప్రజలచే ఎర్ర జెండాను పట్టించి నిజాం నైజాం బాబులను ఉరికిచ్చి వారిని నేలమట్టం చేసి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర ఎర్రజెండాలకు ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాదుల శ్రీనివాస్ అన్నారు మంగళవారం మరిపెడ మండలం, గుండెపుడి గ్రామంలో సిపిఎం మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వ్యక్తి సాకిరి పోవాలని దున్నే వాడికి భూమి కావాలని ఎర్రజెండా ముందుండి ఆంధ్ర మాసవ పేరుతో పోరాటం సాగించి ప్రజలను పోరాటంలోకి దింపిన చరిత్ర పది లక్షల ఎకరాల భూమిని పంచి గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర ఎర్రజెండాలకు ఉందని దీనిని ఎప్పుడు ప్రజలు మరిచిపోవద్దని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొనని ఈ సెవెంత్ పాత్రలేని బిజెపి మతోన్మాద శక్తులు తెలంగాణకు మేము వారసులమని ఇది ముస్లింలకు హిందువులకు జరిగిన పోరాటమని బిజెపి నాయకులు చిత్రీకించటం సిగ్గుచేటని వారన్నారు బిజెపి చెప్పిన తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మి ఓట్లేసి గెలిపిస్తే బిజెపి ఈనాడు బడా బాబులకు ఊడిగం చేస్తూ పేద ప్రజల శ్రమను అప్పనంగా కాంటాక్టుకు దోచిపెట్టడాన్ని వారు వ్యతిరేకించారు ఎన్నికల ముందు పేద ప్రజలకు ఇచ్చిన జన్ ధన్ పథకం కింద ప్రతి ఇంటికి 15 లక్షల రూపాయలు ఇస్తానని ఇంటికో ఉద్యోగం కలిగిస్తానని నల్ల డబ్బుని గుంజి పేద ప్రజలకు పంచుతానని విద్యా వైద్యాన్ని మెరుగుపరిచి పేద ప్రజలకు అందిస్తానని చెప్పిన మాటలన్నీ ఉత్తమాటలేనని ఈ విషయాన్ని పేద ప్రజలు అర్థం చేసుకొని రానున్న రోజుల్లో బిజెపిని గద్దె దించాలని వారన్నారు అదేవిధంగా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అలసత్వం చేస్తుందని రైతు రుణమాఫీ పూర్తిగా చెయ్యలేదని అలాగే గ్యాస్ ఉచిత కరెంటు వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు పత్రి మహిళకు 2500 ఇస్తాన సంక్షేమ పథకాలు కూడా ఇప్పటివరకు అమలు కాలేదని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న గ్రామ కార్యదర్శి గుండగాని మధుసూదన్ శాఖ కార్యదర్శిలు ఎస్కే షరీఫ్ అల్లి శ్రీనివాసరెడ్డి సోషల్ మీడియా బాధ్యులు బోడ పట్ల రాజశేఖర్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే మౌలానా సిపిఎం మండల నాయకులు అనంత చారి తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



అక్షర విజేత, మానకొండూరు: తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామ పరిధిలోని ఎల్ఎండి కాలనీలో గల రామ్ లీలా మైదానంలో నిర్వహించనున్న విజయదశమి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా ఉత్సవ కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ గా కుంట రాజేందర్ రెడ్డి, కో కన్వీనర్ గా గవ్వ రాజేందర్ రెడ్డి, సభ్యులుగా కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గూడ కమలాకర్, గవ్వ రవీందర్ రెడ్డిలను ఎన్నుకున్నామని ఆయన తెలిపారు. విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఎల్ఎండి కాలనీలోని రామ్ లీలా మైదానంలో రావణాసురుడి దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని, ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ ఈసారి కూడా రామ్ లీలా మైదానంలో విజయదశమి వేడుకలను అంగరంగ వైభవంగా, అట్టహాసంగా నిర్వహించేందుకు ఉత్తమ కమిటీని ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే వివరించారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి వివిధ శాఖల ఉద్యోగులను కూడా ఈ వేడుకల్లో భాగస్వాములను చేస్తున్నామని, విజయదశమి వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు, సకుటుంబ సమేతంగా వస్తుంటారని, వారందరిని అలరించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నామని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులను కల్పించేందుకు ఉత్సవ కమిటీకి బాధ్యతలను అప్పగించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, ఇల్లంతకుంట మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, సిరిగిరి కొండలరావు, ఇనుగొండ వీర చంద్రారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కాలువ మల్లేశం, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, పోలు రాము, పోలు మహేష్, నోముల అని తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లు, పోషకాహారం ఇవ్వని అంగన్వాడీ టీచర్

**-అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గర్భిణీల డిమాండ్**




అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయిబజార్ 3వ సెక్టార్ పరిధిలోని 23వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో టీచర్ సైదమ్మ గర్భిణీలు, బాలింతలకు గుడ్లు, పాలు, పోషకాహారం ఇవ్వడం లేదని పలువురు గర్భిణీలు మంగళవారం స్థానిక అంగన్వాడీ సెంటర్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీలు మాట్లాడుతూ అంగన్వాడీలో పోషకాహారం అందిస్తున్నట్లు టీచర్ కానీ, ఆయా కానీ మాకు సమాచారం ఇవ్వడం లేదన్నారు. మాకు పోషకాహారం అందిస్తున్నట్లు విషయం తెలిసినప్పుడు కేంద్రానికి వస్తే మాతో ఒకేసారి పది రోజుల సంతకాలు పెట్టించుకొని ఆ ఒక్కరోజే పోషకాహారం ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక మెను ఉన్నప్పటికి రోజు ఒకే కూర టామట పప్పు మాత్రమే వండుతున్నారు కూర మార్చాలని అడిగితే అంగన్వాడీ టీచర్ మమ్మల్నే కూరగాయలు తెచ్చుకోమంటుందన్నారు. 0-5పిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య దృష్ట్యా ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రంలో మాకు ఎలాంటి సదుపాయాలు అందడం లేదని ఆరోపించారు. ఇదేమని ప్రశ్నిస్తే మాపైనే ఎదురుదాడి చేసేందుకు ప్రయత్నిస్తుందని గర్భిణీలు పేర్కొన్నారు. ఇప్పటికైనా సదరు అంగన్వాడీ కేంద్రంపై ఉన్నతాధికారులు స్పందించి తగిన విచారణ చేసి గర్భిణీలు, బాలింతలు, శిశువులకు ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ టీచర్ వివరణ

ఈ విషయమై అంగన్వాడి టీచర్ సైదమ్మను వివరణ కోరగా తాను క్రమం తప్పకుండా ప్రతిరోజు గుడ్లు పోషకాహారం అందిస్తూ రికార్డులో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రానికి రాకుండా తాను అంటే గిట్టని వారు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సమాధానం ఇచ్చారు.

# వంగ రాజేశ్వర్ రెడ్డి ని కలిసిన నంగునూరు మండలం పలు గ్రామాల బి ఆర్ఎస్ నాయకులు యువత



అక్షర విజేత నంగునూర్:- నంగునూరు మండలలోని పలు గ్రామాల బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ యువత అదేవిధంగా పలు గ్రామాల్లోని యువత సిద్దిపేట నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు, దైవ కార్యక్రమాలకు సహాయం అందిస్తున్నటువంటి యువ నాయకులు వ్యాపారవేత్త రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను తెలపడం జరిగింది ఈ ఆత్మీయ సమావేశంలో నంగునూరు వివిధ గ్రామ నాయకుల ఖాతా - మాజీ సర్పంచ్ చల్ల దశమంత రెడ్డి, కోలకని సంపత్, భాస్కర్,ప్రవీణ్, యాట మహేష్ , సాయి రెడ్డి, మనోజ్, అనిల్, అభి వంశీ గ్రామ యువత బూసిరెడ్డి నరోత్తం రెడ్డి అనంతరం అనంతరాజయ్య నరసింహారెడ్డి బూసిరెడ్డి కృష్ణారెడ్డి తిమ్మయిపల్లి మాజీ సర్పంచ్ నర్సింహులు, శ్రీనివాస్, పి కృష్ణ, సతీష్, రాజశేఖర్ రెడ్డి సురేందర్ రెడ్డి మహేందర్ రెడ్డి నరసింహారెడ్డి శ్రీకాంత్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలాల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**



అక్షర విజేత, మానకొండూరు: మంగళవారం తిమ్మాపూర్ మోడల్ స్కూల్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, డీఈవో జనార్దన్ రావు తో కలిసి విద్యార్థులకు బూట్లు , సాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్, బూట్లు, పౌష్టికాహారం తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా మని.. శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లాలోని 22,318 మంది విద్యార్థులకు బూట్లు, సాక్సులు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 15,500 మందికి పంపిణీ చేశామన్నారు. ఒక్కో విద్యార్థికి బూట్లు మూడు జతల సాక్సులు అందిస్తున్నామన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ జనార్దన్ డీ పీ ఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, టూరిజం ఆఫీసర్, యూత్ కోఆర్డినేటర్ రాంబాబు, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ మధుసూదన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వనజ, సీనియర్ పీజీటీ అంజి, పీఈటీ నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంతారం గ్రామ శివారిలో నమూనా చిత్రపటాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే 110 ఎకరాల అర్బన్ పార్కు పనులు వేగవంతం

**-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశం**



అక్షర విజేత, తాండూరు తాండూర్ నియోజకవర్గం లోని తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో నిర్మిస్తున్న అర్బన్ పార్కుకు చేయబోయే పనులు మంగళవారం తాండూరు అటవీ శాఖ అధికారుతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అర్బన్ పార్కు పనులపై సమీక్షించారు. అర్బన్ పార్కు నమూనా చిత్రాన్ని పరిశీలించారు. పార్కులో ఏర్పాటు చేసే యోగా షెడ్, వాకింగ్ ట్రాక్, చిన్నారుల ప్లేగార్డెన్. వాచ్ టవర్ పనులను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. అదేవిధంగా బషీరాబాద్ మండలం మైల్వార్, జలాల్ పూర్, నీళ్లపల్లి గ్రామాల శివారులో అటవీ శాఖ సరిహద్దు భూ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్, ఇంచార్జ్ సెక్షన్ ఆఫీసర్ పీర్యానాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి.

**-ప్రభుత్వ ఆసుపత్రి మంజూరుకు ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేత.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గ్రామాల్లో ఉన్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యం అని అన్నారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి లేక 15 గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి వెల్జాల్ గ్రామస్థులు తీసుకేళ్లారు.ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే అన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాస్ మూర్తి,మాజీ ఉప సర్పంచులు బి నర్సింలు,ఎంఎ అజీజ్,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్,సీనియర్ నాయకులు సి .వెంకటరెడ్డి,పి. అశోక్ బాబు,మాజీ సింగల్ విండో డైరెక్టర్,తిరుమణి కృష్ణయ్య గౌడ్,యువ నాయకులు మల్ల మల్లేష్,చింతకాయల లక్ష్మణ్,పుల్జాల విష్ణు,మెకానిక్ బాబా తదితరులు పాల్గొన్నారు...

# షాబాద్ మండలంలో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పీసరి సతీష్ రెడ్డి



**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలంలో ఏట్లెర్రవల్లి తిరుమలపూర్ గ్రామంలో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని ప్రతి గ్రామంలో యువకులు పెద్ద సంఖ్యలో సభ్యత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు కార్యకర్తలు అందరూ సైనికుల పనిచేయాలని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారీ సభ్యత్వం విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కిరణ్ . మహేందర్ రెడ్డి లచ్చయ్య భీమయ్య మనోహర్ రెడ్డి వినీత్ గ్రామస్తులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్లో గణితం బోధించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

**అక్షర విజేత నర్సంపేట/** ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామంలోని మోడల్ స్కూల్లో గంటల ప్రతిపాదికన గణితం బోధించేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సునీత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ ఎమ్మెస్సీ గణితం బి.ఎడ్ ఉన్నవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 26న ఇంటర్వ్యూకు హాజరు కాగలరని తెలిపారు.




# షాబాద్ లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



**అక్షర విజేత షాబాద్ :** "స్వచ్ఛతాహి సేవానుండి వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామ పంచాయతీ సిబ్బందికి మరియు వారి కుటుంబాలకు పీహెచ్సీ షాబాద్ మరియు చందన్ వల్లి నందు మెడికల్ క్యాంపు నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ , మెడికల్ ఆఫీసర్ -షాబాద్ తబుసం , మెడికల్ ఆఫీసర్ చందనవల్లి స్వర్ణలత ,ఎంపీ ఓ శ్రీనివాస్ , ఏపీఓ వీరా సింగ్ , అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శి , అన్ని క్లస్టర్ల ఏఎన్ఎం లు, అందరూ ఆశ వర్కర్లు, పిహెచ్సి పరిధిలోని సిబ్బంది పాల్గొనడం జరిగింది.

కేజీబీవీ పాఠశాల యందు విద్యార్థులకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం పై అవగాహన కల్పించి విద్యార్థుల చేత స్వచ్ఛతా ప్రతిజ్ఞ మరియు మానవహారం చేయించనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఎంఈఓ , ఎంపీ ఓ , ఏపీఓ , షాబాద్ గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి , కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ,పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## 16 వార్డులో భారతీయ జనతా పార్టీ

# సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పట్టణంలోని 16 వ వార్డు 116,117 బూత్ లలో వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత - వీరేందర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ %డ% సభ్యత్వ నమోదు రాష్ట్ర ఇంచార్జ్ రామచందర్ రావు మరియు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరై వార్డు ప్రజలకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం అందించారు.... ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సభ్యత్వ కార్యక్రమం వేగంగా నడుస్తుందన్నారు.. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరిస్తున్నారని తెలిసిపోయింది.. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా 8800002024 కు మిస్డ్ కాల్ ఇచ్చి భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 10 సంవత్సరాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల కొరకు పనిచేస్తున్నారు... పేద ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగింది.. కరోనా ఆపద సమయంలో దేశ ప్రజలందరికీ ఉచిత వ్యాక్సినేషన్ ఇప్పించి వారి ప్రాణాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కాపాడడం జరిగింది.. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానం లో నిలబెట్టడానికి నిరంతరం ప్రధానమంత్రి మోడీ పనిచేస్తున్నారు... మోడీ ప్రధాని అయ్యాక దేశం ఆర్థిక రక్షణ రంగంలో బలంగా తయారైంది... కావున ప్రజలందరూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనకు మద్దతు తెలిపుటకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకొని మద్దతు తెలపాలని కోరారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎం డి అబీద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, మాజీ కౌన్సిలర్ గోగుల రమేష్, జిల్లా నాయకులు కోదాటి మాధవరావు, సలిగంటి గణేష్ ,శ్రీనివాస్ గౌడ్, పట్టణ నాయకులు గొల్లపల్లి శ్రీను ఏక స్వామి, సురభి విజయ్, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, గన్నోజు భరత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

**అక్షర విజేత షాబాద్:** వర్షాకాలం ప్రభావంతో మిషన్ భగీరథ వాటర్ ను కలుషితం కాకుండా చూడాలని జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి తెలిపారు మంగళవారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు మిషన్ భగీరథ నీళ్లు గ్రామాలలో ఎలాంటి కలుషితం లేకుండా సరఫరా చేయాలన్నారు ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా వాటర్ లీకేజీలను శుభ్రం చేయాలన్నారు గ్రామపంచాయతీ లో పనిచేసే ప్రతి ఒక్కరూ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలన్నారు.మంచినీటి సహాయకులు కార్యక్రమానికి గ్రామ పంచాయతీలలో పనిచేయు సిబ్బంది కి 4 రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి కృష్ణారెడ్డి , ఈఈ (గ్రామీణ మంచి నీటి సరఫరా) రాజేశ్వర్ , డీఈఈ చేవెళ్ళ హరిక , ఎంపిడివో అపర్ణ , ఏఈ చంద్రమోహన్ , ప్రఫుల్ , ఏఈ చేవెళ్ళ గీతా స్రవంతి ,వాటర్ లైన్ మెన్ మరియు గ్రామ పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.



# వినూత్నంగా విజయనగరం ఉత్సవాలు

**-13 వేదికల్లో ఉత్సవ కార్యక్రమాల నిర్వహణ -జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్**



**అక్షర విజేత విజయనగరం జిల్లా ప్రతినిధి:** ఈ ఏడాది విభిన్నంగా, వినూత్నంగా విజయనగరం ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. ఉత్సవాల నిర్వహణపై కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు, జీవితకాల సభ్యులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలన్నారు. నాలుగు రోజుల్లో కార్యక్రమాలను ఖరారు చేయాలని సూచించారు. ఉత్సవాలకు పలువురు ప్రముఖులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా భారీ స్థాయిలో ఏర్పాట్లను చేయాలని చెప్పారు. ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్ణయించిన వేదికలు, ఏర్పాటు చేసిన కార్యక్రమాలు, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లుపై చర్చించారు. అక్టోబరు 13న ఉత్సవాల ప్రారంభ ర్యాలీని శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి ప్రారంభించి, అయోద్యా మైదానం వరకు నిర్వహించాలని, ప్రారంభ కార్యక్రమాన్ని అయోద్యా మైదానంలోనే ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా తెలిపారు.ఈ ర్యాలీని వివిధ జానపద కళారూపాలతో, సుమారు 15వేల మందితో గొప్పగా నిర్వహించాలని సూచించారు.అయోధ్యా మైదానంలో ప్రారంభ కార్యక్రమంతోపాటు 13, 14 తేదీల్లో రెండు రోజులు సాయంత్రం మెగా కల్చరల్ ఈవెంట్‌ను నిర్వహిస్తామన్నారు. అలాగే ఇక్కడే పెట్‌షో కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహారాజా సంగీత, నృత్య కళాశాలలో ఫ్లవర్ అండ్ ఫ్రూట్‌షో, కోటలో వైజ్ఞానిక, స్టాంప్స్, నాణేల ప్రదర్శన, గురజాడ కళాభారతిలో నాటక ప్రదర్శన, విజ్జీ స్టేడియంలో క్రీడాపోటీలు, రాజీవ్ స్టేడియంలో హెలీకాప్టర్ రైడ్, ఆనందగజపతి కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు, బొంకులదిబ్బ వద్ద సురభి నాటక ప్రదర్శన, కోట ముందు భాగంలో పులివేషాల ప్రదర్శన, ట్యాంకుబండ్ రోడ్డు మాన్సాస్ గ్రౌండ్‌లో సారస్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వేదికల్లో కార్యక్రమాలను చర్చించిన అనంతరం, కొత్తగా లయన్స్ క్లబ్‌లో జానపద కళల ప్రదర్శన, ఎంఆర్ లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో కవిసమ్మేళనాలు, ఆధ్యాత్మిక కచేరీలను నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, విజయనగరం ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, బొబ్బిలి ఆర్‌డిఓ ఎ.సాయిశ్రీ, కమిటీల అధికారిక సభ్యులు, అనధికార సభ్యులు, లైఫ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ కుక్కలు

**-భయాందోళనకు గురవుతున్న**

**-గ్రామస్తులు పట్టించుకోనిఅధికారులు**

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పలు ప్రాంతాల్లో కుక్క ల బెడద ఎక్కువవుతోంది కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు దీంతో పలు ప్రాంతాల్లో రోడ్లపైకి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామంలోని పలు కాలనీలో పాటు పలు మండల కేంద్రా గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది గతంలో ఆయా గ్రామాలలో కుక్కలను బందించి ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది కుక్కలు దాడులు చేస్తున్నాయని పిల్లలను పాఠశాలకు పంపడం వల్ల భయం ఆందోళనకు గురవుతున్నామని.ప్రజలు మూగజీవాలు పశువులు రహదారులపై వెళుతుంటే కుక్కలు పరుగులు తీసి దాడులు చేస్తున్నాయి అని ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంట కుక్కలు వెం బడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు.



కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన చూసి భయపడుతున్నారు గ్రామంలో దాదాపుగా ప్రతీ గ్రామంలో సుమారు 200 నుంచి 300 వరకు సుమారు వెయ్యి పైగా వరకు కుక్కలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా ఉందిఅని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పేటలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి సూర్యపేట నియోజికవర్గం పరిధిలోని చివ్వేంల మండలం పాండ్యానాయక్ తండా బి ఆర్ ఎస్ నాయకుడు దరావత్ వీరన్న నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..

వట్టిఖమ్మం పహాడ్ లో వట్టిఖమ్మం పహాడ్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ మట్టపల్లి నర్సమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..

ఐలాపురం గ్రామంలో.. చివ్వేంల మండలపరిదిలోని ఐలాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నక్క వీరస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..



కుడకుడలో. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుర్రం కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి.

# జాలి ఫోనిక్స్ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్.



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి చివ్వేంల శ్రీ చైతన్య పాఠశాల బీబీ గూడెం నందు ఐదు మండలాల డివిజన్ స్థాయి ఉపాధ్యాయులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని ఆంగ్ల భాషలు నేర్చుకోవడంలో విద్యార్థులకు ఉన్న భయాలను తొలగించాలని శిక్షణలో నేర్చుకున్న మెలకువలను తరగతి గదిలో అమలుపరచడం ద్వారా ఆంగ్ల పదజాలము, మాతృభాషలో దాని అర్థము, ఉచ్చారణ,ఫోనిక్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ విద్యార్థులకు పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ విజ్ఞానంతో పాటు వినోద దాయకంగా ఉంది అనే అభిప్రాయాన్ని అందరూ వ్యక్తం చేశారు.ఇది విద్యార్థుల అభ్యసనను మెరుగుపరుస్తుందని భావి విద్యార్థులు భవిష్యత్తు అవసరాలను స్థానికంగా, దేశీయంగా అంతర్జాతీయంగా అందించగల సమర్థులు కావాలని ఆంగ్ల భాషలో ఉన్న విషయాన్ని తెలుగులో తెలుగులో ఉన్న విషయాన్ని ఆంగ్లంలో కి అనువాదం చేయగల సమర్థత రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తరగతి గది బోధనలు విప్లవాత్మకమైన మార్పులు జాలి ఫోనిక్ శిక్షణ ద్వారా వస్తుందని తెలిపారు. . ఈ కార్యక్రమములో జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్, క్వాలిటీ కోఆర్డినేటర్ దేవరశెట్టి జనార్ధన్, కోర్సు కోఆర్డినేటర్ కే గోపాలరావు, జాలి ఫోనిక్స్ రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఎస్ వి గోమతి, హర్ష బాన్సలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పురపాలక సంఘము - సూర్యాపేట

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి ప్రజలకు మెరుగు ఆయిన సేవలు అందించుటకు కృషి చేయుట జరుగుతుంది మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.మున్సిపల్ సాధారణ సమావేశం లో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం నుండి పట్టణ ప్రగతి,ఎస్.డీ.ఎఫ్ నిధులు సూర్యాపేట మున్సిపాల్టీకి మంజూరు అయ్యాయి అని పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాక అభివృద్ధి పనులు నిలిచి పోయాయి అని అన్నారు.



ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి సూర్యాపేట అభివృద్ధికి తోడ్పాటు అందివ్వాలి అన్నారు...అజెండాలో పొందుపర్చిన 13 అంశములను ఆమోదించుట జరిగింది . అనంతరం జరిగిన జీరో అవర్లో కౌన్సిలర్లు తమ వార్డు సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకొని వొచ్చారు. కౌన్సిలర్ లు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ సమస్యలు గురించి కౌన్సిల్ దృష్టికి తీసుకొని రాగ సమావేశానికి హాజరు ఆయిన పబ్లిక్ హెల్త్ డి. ఈ రమాదేవి మాట్లాడుతూ ఇండ్ల నుండి ప్రజలు చెత్త,ప్లాస్టిక్ కవర్లు, వేయడం వల్ల మురికి నీరు మ్యానువల్స్ నుండి బయటకు వొస్తున్నది అని ప్రజలలో అవైర్ నెస్ రావాలి అని అన్నారు, అండర్ గ్రౌండు డ్రయినేజ్ పైపుల పై సీసీ ప్యాచ్ వర్క్ లను చేయిస్తాము అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ కు సమస్యలు ఉంటే నేరుగా తనకు ఫోన్ చేసి తెలపాలి అన్నారు.పట్టణంలో ప్రజలు డెంగ్యూ , మలేరియా , వైరల్ ఫీవర్ లతో బాధ పడుచున్నారు అని ప్రభుత్వ హాస్పిటల్ కు పోతే ప్రజలకు వైద్యం అందుట లేదని ప్రజలకు మెరుగు ఆయిన సేవలు అందించాలి అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లలో , ల్యాబ్ లలో ,మెడికల్ షాప్ లలో ఇష్టం వొచ్చి నట్లు అమౌంట్ వసూలు చేస్తున్నారు అని డాక్టర్ ఫీజు 400-500 వసూలు చేసి సామాన్యునికి వైద్యం అందుక అప్పుల పాలు అవుచున్నారు అన్నారు.సమావేశమునకు డీ.ఏం .ఎచ్ .ఓ కార్యాలయం నుండి హాజరు అయిన డాక్టర్ పి. జయమనోరి మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకొని పోయి సమస్య పరిష్కరిస్తాము అన్నారు .

పట్టణంలో నీటి సరఫరా చేయుటలో మిషన్ భగీరథ వారు రోజుకు 21 ఏం. ఎల్. డి వాటర్ రావాల్సి ఉండగా కేవలం 17 ఏం.ఎల్.డి వాటర్ వొస్తున్నది అని దీనివల్ల ప్రజలకు నీటి సరఫరా సకాలంలో సరఫరా కావడం లేదని దీని పై సమాచారం ఇవ్వాలని కౌన్సిలర్లు అడగగా సమావేశానికి హాజరు ఆయిన మిషన్ భగీరథ డీ.ఇ.రాజేందర్ మాట్లాడుతూ పట్టణానికి సరిపడ నీరు సరఫరా చేయుటలో విద్యుత్ సమస్య తలెత్తడం తో పాటు, మంచి నీటి పైపులైన్ లు లీకేజీల వల్ల సమస్య తలెత్తుటం జరుగుతుంది అన్నారు .. నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు..

# ఇథనాల్ పరిశ్రమ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాము జిల్లా అదనపు కలెక్టర్.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిలావార్ పూర్ మండల రైతులు, వివిధ గ్రామస్తులు, ఇథనాల్ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల అభిప్రాయాలు, అనుమానాలు, ప్రశ్నలకు అధికారులు, పరిశ్రమ ప్రతినిధుల నుంచి సమాధానాలు, వివరణలు అడిగి తెలుసుకున్నారు. రైతుల ప్రశ్నలపై శాస్త్రీయంగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో దిలవార్ పూర్ మండలంలోని వివిధ గ్రామస్తులు, రైతులు, వివిధ శాఖల అధికారులు, ఇథనాల్ పరిశ్రమ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యం మహాబలం

# అందరం కలిసి ఉంటే ఏదైనా సాధించగలం బత్తుల

**-సిపిఎం పార్టీ లక్ష్మీపురం కార్యదర్శిగా గుంటుక కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక**



అక్షర విజేత బూర్గంపాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురంలో సిపిఎం పార్టీ మహాసభ జరిగింది ఈ సభలో కార్యదర్శిగా గుంటుక కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు. పాల్గొని జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం సామాన్య ప్రజల పైన వారాలు మోపుతున్నారని కార్మిక హక్కులని కాల రాస్తున్నారని 29 కార్మిక చట్టాలని నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి కార్మికుల్ని యజమానికి బానిసలుగా చేసే కుట్రతో భాగంగా కార్మిక హక్కుల్ని సవరిస్తు న్నారని అదే కాక 8 గంటల పనిని 12 గంటలకి మారుస్తున్నారని నిరుద్యోగం పెరిగిపోతుందని ఉన్న ఉద్యోగులని తొలగిస్తున్నారని. పారిశ్రామిక ఫ్యాక్టరీలు మూతపడే పరిస్థితికి తీసుకొస్తుందని దేశవ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిలో జాబు కార్డులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఉపాధి కార్మికులకు పనిలేకుండా చేయాలనే ఆలోచనతోనే కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు ప్రజల పైన మోపుతున్నారని నిత్యవసర సరుకులు కొనుక్కొని తినే పరిస్తితి లేదని ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై కార్మిక వర్గం వ్యవసాయ కార్మికులు రైతులు ఇతర కార్మికులందరూ ఏకమై పోరాటంలోకి ముందుకు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు ప్రభుత్వం ఆస్తుల్ని కార్పొరేటు శక్తులకి గుండుగుస్తాగా అమ్మేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రజలు పోరాటాలకు ముందుకు రావలసిన అవసరం ఉందని అన్నారు.

లక్ష్మీ పురం చుట్టూ ఐటిసి పి ఎస్ పి డి ఫ్యాక్టరీ కి సంబంధించిన గోడంములు విపరీతంగా ఉన్నాయని అట్టల ఫ్యాక్టరీలు వాటి వల్ల కాలుష్యం ప్రజల అనారోగ్యానికి గురి అవుతున్నారని క్యాన్సరు అనారో గ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని అందుకు ఆ గ్రామ ప్ర జలుకు గోదావరి మంచినీళ్లు లక్ష్మీపురానికి అందించాలని ఐటీసీ పిఎస్పీడీ మేనేజ్మెంట్ ఆ రకమైన ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ప్రజల ప్రాణాలని కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగులు సాయి నాగేశ్వరరావు రమేష్ గణేష్ రాజేష్ తాటి వెంకటేశ్వర్లు సామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# పి.డి.ఎస్.యు (50 వసంతాలు)

# అర్ధ శతాబ్దోత్సవ సభల కరపత్రం ఆవిష్కరణ



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి పి.డి.ఎస్.యు అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా పి.డి.ఎస్.యు (50 వసంతాల) అర్ధ శతాబ్దోత్సవ సభల కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవిష్కరించారు.

ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడుతూ 1974 సం,,లో పి.డి.ఎస్. యూ ఏర్పడిందని, గత 50 సంవత్సరాల కాలంలో విద్య రంగ సమస్యలపై, శాస్త్రీయ విద్యా సాధనకై, సమ సమాజ స్థాపనకై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం, విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం పోరాడుతూ వస్తుందన్నారు. 50 ఏళ్ల లో జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,కొలా శంకర్,చేరాలు, మారోజు వీరన్న,రంగవల్లి,యానాల విరరెడ్డి, లాంటి ఎందరో విద్యార్థి రత్నాలు తమ బిగిపిడికిలి జెండా కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని అన్నారు. విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని, సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 4న, హైదరబాద్ లో ఠాగూర్ ఆడిటోరియం, ఉస్మానియా యూనివర్సిటీ లో 24న జరిగే పి.డి.ఎస్.యూ అర్ధ శతాభోత్సవ సభను పూర్వ, ప్రస్తుత పి.డి.ఎస్.యూ కార్యకర్తలు జయప్రదం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు షారోని, పవిత్ర, రాజేశ్వరి, సౌమ్య, మహేష్, నవీన్, తరుణ్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ బహిరంగ సభ సమావేశానికి బయల్దేరిన మామడ మండల రేషన్ డీలర్లు



**అక్షర విజేత మామడ:** మంగళవారం రోజున హైద్రాబాద్ పటాన్ చెరువు లోని జీఎంఆర్ కన్వెన్షన్ హాలు లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి రేషన్ డీలర్ల సమావేశానికి రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు నాయకోటి రాజు పిలుపు మేరకు చౌకధరల దుకాణాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి మామడ మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు మరియు నిర్మల్ జిల్లా సెక్రటరీ షేక్.మౌలానా ఆధ్వర్యం లో మండలం లోని ప్రతీ గ్రామానికి చెందిన చౌకధరల దుకాణ డీలర్లు బయలుదేరి వెళ్ళడం జరిగినది.

# చోరీ నిందితుడు అరెస్ట్



**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిది:** పూసపటిరేగ మండలం కొవ్వాడ గ్రామానికి చెందిన నక్కన లక్ష్మణరావు ఈనెల 13 తేదీన తన కుటుంబ సభ్యుల ఎల్ఐసి బాండ్స్ రెన్యువల్ కోసం డబ్బులు పట్టుకుని విజయనగరం ఎల్ఐసి బిల్డింగ్‌కు రాగా, అక్కడ టెక్నికల్ సమస్య వల్ల ఆ డబ్బులు కట్టకుండా ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో వైన్ షాప్ కు వద్దకు వెళ్ళినప్పుడు అక్కడ ఒక గుర్తు తెలియని వ్యక్తి లక్ష్మణరావును పరిచయం చేసుకొని తన స్కూటీ బండి పై లిఫ్ట్ ఇస్తానని చెప్పి కొంత దూరం తీసుకెళ్ళాడు. ఇతను వద్ద ఉన్న 50,000/- నగదును దౌర్జన్యంగా లాక్కున్నాడు. ఫిర్యాదు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా స్నాచింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సిసి టి.వి.పుటేజ్ (టెక్నికల్ సపోర్ట్ ) సహాయం తో నిందితుడిని గుర్తించామని పట్టణ సిఐ తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు ఆచూకీ గురించి సమాచారం రాగా మంగళవారం పద్మావతి నగర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తున్నప్పుడు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల, అల్లినగరంకు చెందిన నిందితుడ్కెన బసవ కనకరాజు స్నాచింగ్ కు ఉపయోగించిన వాహనంపై వస్తున్నప్పుడు మోటార్ సైకిల్ ను ఆపి తనిఖీ చేసి విచారించగా నిందితుడు పై నేరం అంగీకరించాడు. అతని వద్ద స్నాచింగ్‌లో దొంగలించిన డబ్బు, 38,500/- మరియు ఎల్ఐసి బాండు రిసీప్స్‌ను ఫిర్యాదు తరుపున ఉన్నవారి ఆధార్ కార్డులను రికవరీ చేయడం జరిగిందని నిందితుడు స్నాచింగ్ ఉపయోగించిన యమహా ఫ్యాసినో మోపెడ్ ని కూడా సీజ్ చేసి, ' కోర్టు నందు హాజరుపంచామని తెలిపారు,

# ఈవీఎం గోదామును రాజకీయ నాయకుల సమక్షంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి వివిధ రాజకీయ నాయకుల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కొరిపల్లి శ్రావణ్ రెడ్డి, గంద్రత్ రమేష్, నరేష్ లు, భద్రతా సిబ్బంది, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్స్ కన్వర్షన్ చేసే వరకు జేఎల్ఎం సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ నిలిపివేయాలి

**-టీవీఏసి జేఏసీ చైర్మన్ కే ఈశ్వర్ రావు, కన్వీనర్ ఎంఏ వజీర్ కో ఛైర్మన్ చింతా ఎల్లయ్య**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** జిల్లా కేంద్రంలోని సిఐటియు భవన్లో ఏర్పాటుచేసిన తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కవర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీవీఏసి - జేఏసీ చైర్మన్ కే ఈశ్వర రావు మాట్లాడుతూ ఆర్టిజన్స్ కన్వర్షన్ చేసే వరకు జేఎల్ఎం,సబ్ ఇంజనీర్ పోస్టులు భర్తీ నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ల రెగ్యులరైజేషన్ పేరుతో కాలయాపన చేస్తూ కాలం గడుపుకుంటూ వచ్చింది ఈ ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను పక్కకు పెట్టి జేఎల్ఎం సబ్ ఇంజనీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించడం సబబు కాదని అన్నారు. ఇదే జరిగితే ప్రస్తుతం పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరికీ అన్యాయం జరుగుతుందని అన్నారు.కావున ఆర్టీజన్ కార్మికులందరికీ ముందు కన్వర్షన్ చేసి ఆ తర్వాతే జేఎల్ఎం, సబ్ ఇంజనీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు.ఇదే విషయమై టీవీఏసి జేఏసీగా ఈ నెల 26వ తారీకు న లంచ్ టైం లో కార్పొరేట్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆర్టిజన్స్ అందరు కలిసి విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీఏజె కన్వీనర్ నరేందర్ కో కన్వీనర్ కే వెంకటనారాయణ, జీవన్ నాయక్, రమేష్, మల్లయ్యు సురేష్ , కొండ అర్జున్, యాకన్న ఏ శ్రీ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముందుదగా..వెనుక దగా.... ఏది కల్తీయో తెలుసు...మరి ఎందుకో అలుసు

**ఎం.విజయ భాస్కర్**



**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:** బియ్యంలో రాళ్ళు...మంచి వెన్నలో మైదా...నెయ్యిలో చెప్పలేనన్ని చేపనూనెలు..లేదా మాంసం కొవ్వులు... నకిలీ మందులు..పాలల్లో నీళ్ళు..పిండిపదార్థాలు, గంజి ...కాస్టిక్ సోడా...టీ పొడిలో రసాయనాలు....ఇక పానీపూరీ...చాట్‌లో అనేక విష పథార్ధాలు. జీవితాలతో వ్యాపారం చేసే దగాకోరులు...బడా చోరులు మనచుట్టూ ఉన్నారని తెలుసు. అయినా ప్రశ్నించే మనస్తత్వాన్ని..ఎదిరించే ధ్కైర్యాన్ని కూడా తెచ్చుకోలేక మనకెందుకులే తలనొప్పి...అంటూ సర్దుకు పోతూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నాం. కొందరు చేసే తప్పుకు మనని మనమే బతుకు నుంచి గిరాటా వేసుకుంటున్నాం.

సమయానికి ఏదో కొనేస్తుంటాం. లేదా మన ఆర్ధిక పరిస్థితికి తగ్గట్టు సర్ధుకుపోయేందుకు కావలసిన తెచ్చుకుంటాం. ఇక విషయానికి వస్తే పంచదార కల్తీ చేస్తే రానురాను చూపుమందగిస్తుంది. శరీరంలో వణుకు వస్తుంది. వికారం పుడుతుంది. వెన్నలో అయితే వనస్పతి, మొటానిల్ ఎల్లో లాంటి రంగులు కలుపుతుంటారు. చిలకడ దుంప, బంగాళదుంప, పిండి కలపడంతో కేన్సర్‌ను మనం చౌకగా తెచ్చుకోవచ్చు. నెయ్యిలో అయితే గతంలో వనస్పతి మాత్రమే కలిపేవారు. కానీ, ఇటీవల వింటున్న విషయాన్ని బట్టి చూస్తే చేపనూనె...పశువుల కొవ్వు కూడా పనికొస్తాయని తెలుసుకున్నారు. దీనివల్ల రానురాను జీర్ణకోశ వ్యాధులు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బాధ్య త్కెలమని ఒకటి అమ్ముతుంటారు. దానిలో పిచ్చికుసుమ నూనె, బ్రహ్మదండి గింజల నూనె, ఆముదం కలపడం వల్ల చాలామందికి కంటిచూపు పోయిందని ఆయుర్వేద వైద్యులు గతంలో గగ్గొలు పెట్టారు.జలోదరం ఇదొక జబ్బు, గుండె జబ్బులు చాలా దగ్గరగా అందుకే మనకు ఉంటున్నాయి. మిఠాయి పదార్ధాల్లో నిషేధిత రంగులు, కృత్రిమ తీపి కారకాలు కలపడం వల్ల కాన్సర్, కాలేయం దెబ్బతినడం చాలామందికి తెలుసు. తేనెలో కల్తీ పధార్ధాలు గమనిస్తే...నీరు, బెల్లం పాకం కలుపుతారు. దీనివల్ల డీ%-%హైడ్రేషన్ పిల్లలకు వచ్చి మరణాల చివరిదాకా వెళ్తారు. ఇక రవ్వలో ఇనుప రజను గమనించవచ్చు. కొన్ని ప్రాంతాల్లో ఇసుక కూడా కలుస్తుంది. ఉప్పులో తెల్లరాళ్ళు పిండి, సుద్ధ పొడి, కారంలో రంపపుపొట్టు, రంపపుపొట్టుఇటుకపొడి కృత్రిమ రంగులు కలిపి మనకు కొనుగోలు చేస్తారు. దాంతో కాన్సర్‌ను కౌగిలించుకుంటున్నారు. రకతహీనత, అల్సర్ ఒకటేమిటి అన్ని ఒకేసారి మనల్ని చుట్టుముడతాయి.కందిపప్పులో కేసరిపప్పు, మొటాలిక్ ఎల్లో కలపడంతో పక్షవాతతం వచ్చి మూలన కూర్చోపెడుతున్నాది. కాఫీపొడిలో వేయించిన ఈత, చింతగింజలు టీ పొడిలో ఇనుపరజను కలియడంతో ఎపెండిసైటీస్, చిఇన్నపేగులను చుట్టుముట్టే నొప్పి వస్తుంది. అయితే కొన్ని కల్తీలను మనం గమనించవచ్చు. నెయ్యిలో కల్తీనిఇ కనిపెట్టాలంటే ఒక స్పూన్ కరిగిన నెయ్యిలో అదే మోతాదులో గాఢ ఉదజనహరికామ్లం, కొంచుం పంచదార చాలు. దాని అసలు రరంగు తెలిసిపోతుంది. రవ్వలో కిపెట్టాలంటే అయుస్కాంత ముక్క చాలు...గబ..గబా ఇనుపరజను బయటపడిపోతుంది. కారంలో కల్తీ చూడాలంటే గుప్పెడు నీళ్ళు చాలు. కాఫీ పొడిని గమనించాలనంటే 50 మి.లీ. హైడ్రోక్లోరిక్ ఆమ్లం కలిపి పావుగంట నీటిని, వేడి చేయండి...కల్తీ సంగతి తేలిపోతుంది. కానీ, ఇవన్నీ ఎక్కడ చేస్తాం అంటారోమో... అవసరం తీరుతుందని అనుకుంటే..తర్వాత తడిపిమోపుడ్కె ఆసుపత్రి బిల్లు మిమ్మల్ని వెక్కిరిస్తుంది. అయినా ప్రభుత్వం బాధ్యతను విస్మరిస్తే...బోనస్‌గా మనం కొన్న సరుకులే అనారోగ్యాన్ని తెచ్చిపెడతాయి. ఆహార భద్రత విభాగం అధికారులచే తీవ్ర నిఘా చర్యలు క్షేత్ర స్థాయి తనిఖీలలతో అత్యధిశాతం కల్తీ కేరళాలో జరిగిందని తేలింది. 2019 నుంచి 2022 వరకు ఎన్‌సిఆర్‌బి ఇచ్చిన డేటాను చూస్తే 4వేల 694 కేసులు కల్తీ వ్యాపారులపై కేసులు కట్టారు. దీని చట్ట ప్రకారం 272 నుంచి 276 ఐపిసి ప్రకారం వారికి శిక్ష పడిరది. అయితే ఈ రకమైన కల్తీలపై ఇంకా క్షేత్రస్థాయిలో తనిఖీలు ముమ్మరం చేయాలి. దీనికి "పిడి"యాక్ట్ కూడా జోడిరచాలని నిపుణులు కోరుతున్నారు.

# పోషణ్ అభియాన్ కార్యక్రమాల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా మహ్మద్ నగర్ మండల కేంద్రాల్లోకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ పోషణ మాసం కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో పోషణ్ అభియాన్ పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తుంటారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం మరియు పోషకాహార లోపాలపై అవగహన కల్పించారు. పౌష్టిక ఆహారం లోపం వల్ల రక్త హీనత, జనన బరువు తగ్గుదల మొదలగు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని చెప్పారు.గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఎలాంటి పోషకాహర లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని,ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఆహారంగా ఇవ్వాలని,తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహద పడతాయన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహార పదార్థాలను సమయానికి అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు మరియు హెల్త్ వర్కర్లకు సూచించారు.పోషకార లోపాలను అదిగమించడానికి అంగన్వాడీ వర్కర్లు మహిళలలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు.అదేవిధంగా అంగన్వాడీ సెంటర్లలో సిబ్బంది కొరత , మౌలిక సదుపాయల సమస్యలు గురించి తన దృష్టికి వచ్చిందని.

త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జై ప్రదీప్ నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ మహమ్మద్ నగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తదితరులు.

# భారతీయ సంఘం ఆధ్వర్యంలో శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాల కరపత్ర ఆవిష్కరణ



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి శ్రీ రామేశ్వరాలయం కల్వగడ్డ కోరుట్ల వారి ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవారాత్రోత్సవాల ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ భారతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న దుర్గ నవరాత్రుల కరపత్రిక ఆవిష్కరణ ఆలయ సంఘ ఆవరణలో మంగళవారం రోజున జరిగింది. ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ మాట్లాడుతూ ఇట్టి నవరాత్రి ఉత్సవాల్లో చేపట్టే కార్యక్రమాలు ప్రతిరోజు అమ్మవారికి కుంకుమార్చన మరియు రాత్రి 12 గంటల వరకు అమ్మవారికి విశేష హారతి కార్యక్రమం 3 -10- 2024 గురువారం నుండి 11- 10 -2024 ప్రతిరోజు సాంస్కృతిక భజన మరియు దాండియా కార్యక్రమాలు నిర్వహించబడును ప్రతిరోజు అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు కూపన్ ఇవ్వబడును అదే రోజు రాత్రి 10 గంటల తర్వాత డ్రా తీసి డ్రాలో పేరు వచ్చిన వారికి పూజ జరిపించినటువంటి శ్రీ దుర్గాదేవి విగ్రహ ప్రతిమ బహుకరించబడును

ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, కోశాధికారి ఎక్కలదేవి గోపాల్, పిట్ట మధు, మామిడాల మహదేవ్, సిరిపురం ప్రతీప్, పిట్ట హరిష్, ఆలయ పూజారి శ్యామ్ సుందర్ శర్మ, గోనె వినయ్, మామిడాల సాయి, ఏంబేరి ఆకాష్, రాహుల్,గుడిసె శ్రీనివాస్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ట్రైనర్ తో పాటు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు అందుకున్న జినుకల జ్యోతి



అక్షర విజేత నర్సంపేట/ హైదారాబాద్ లో ఈ నెల 21, 22 వ తేదీలలో జరిగిన ఇంపాక్ట్ ట్రెయిన్ ద ట్రెయిన్ వర్క్ షాప్ కార్యక్రమంలో 60 మందితో నిర్వహించిన అన్ని రకాల పోటీ పరీక్షల్లో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రామావరం గ్రామానికి చెందిన నిరుపేద బిడ్డ జినుకల జ్యోతి తన యొక్క ప్రతిభను కనపరచి ఇంపాక్ట్ ట్రైనర్ తో పాటు బెస్ట్ ఫర్ఫార్మెన్స్ ప్రశంసాపత్రంతో పాటు అవార్డును అందుకున్నారు. ఒక నిరుపేద బిడ్డకు అరుదైన గౌరవం దక్కడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఇంపాక్ట్ రూపకర్త గంప నాగేశ్వర్ రావు స్థాపించిన స%శీ%స్థలో తనవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ముందుకెళ్తానని నాతో పాటు సమాజంలో అందరూ బాగుండాలి... అందులో నేనుండాలి... అనే అభిప్రాయంతో నా బాధ్యతను నిర్వహిస్తున్నానని ప్రమాణం చేయడం జరిగిందని జ్యోతి తెలిపారు. నాకు ఈ అవార్డు దక్కడం దాన్ని నేను అందుకోవడం చాలా గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నేను ఈ అవార్డు అందుకోవడానికి తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జ్యోతి హృదయ పూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముదిరాజ్ కోరుట్ల మండల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి కోరుట్ల ముదిరాజ్ మండల ఆత్మగౌరవ సంఘ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని మంగళవారం ముదిరాజ్ మండల సంఘం నాయకులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 8 గ్రామాలు సుమారు 900 కుటుంబాలతో ముదిరాజ్ మండల సంఘం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తుందని నాలుగు సంవత్సరాల క్రితం మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 15 గుంటల స్థలం ప్రొసిడింగ్ పత్రాన్ని అందజేశారని, సంవత్సరం క్రితం ముదిరాజ్ ఆత్మగౌరవ మండల సంఘం భవన నిర్మాణం కోసం 5 లక్షల సిడిపి నిధులు మంజూరైనట్లు వాటి కోసం డీడీలు కూడా కట్టామని జువ్వాడి నరసింగ రావుతో పేర్కొన్నారు. ఇట్టి ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన నరసింగరావు తప్పకుండా అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించి భావన నిర్మాణం కోసం సహకరిస్తానని హామీ ఇచ్చారని ముదిరాజ్ మండల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మండల సంఘం నాయకులు జంగిలి గంగ నరసయ్య, సైదు గంగాధర్, ఉరుమడ్ల వెంకటి, జాగిలం లక్ష్మీనరసయ్య ముదిరాజ్ మండల సంఘం నాయకులు జువ్వాడి నరసింగ రావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాలు పెరుగుతాయి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి మంగళవారం స్థానిక సోఫీనగర్ లోని గురుకుల పాఠశాల, కళాశాలలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులంతా నూతన ఆవిష్కరణల పట్ల దృష్టి సారించాలని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో తమ ఆవిష్కరణలను ప్రదర్శించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులంతా చదువుతోపాటు అన్ని రంగాలలో నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జీవితంలో సైన్స్ కి గల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్ రెడ్డి, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డానియల్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నలిల్లాహి వ ఇన్న ఇలాహి రాజీవున్ గుండెపోటుతో మరణించిన జమీయతే ఉలేమా ఏ హింద్ జే యు హెచ్ అధ్యక్షులు మౌలానా ఖలీల్ సంగమి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న ఎస్ డి పి ఐ పార్టీ



అక్షర విజేత. నంద్యాల పార్టీమౌలానా ఖలీల్ సంఘమి ఇస్లామిక్ వక్తగా ఇస్లాంపై జరిగేదుష్ప్రచారాలపై దౌర్జన్యాలపై ఎల్లప్పుడూ పోరాడే ఒక నాయకుడిగాఉలమాలశ్రేయస్సు,అభ్యున్నత కోసం పోరాడే ఒక మత పెద్దగా మరియు నిరుపేదల వివాహాలకు, వరదలు మరియు ఇతర విపత్తుల వల్ల నష్టపోయిన వారికి కుల మతాలకు అతీతంగా ఆదుకోవడంలో ముందు వరుసలో ఉంటారు అదేవిధంగా పార్టీలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా అందరితో స్నేహభావంతో సోదర భావంతో కలిసి మెలిసి ఉంటారు జే యు హెచ్ జమియతే ఉలమా ఏ హింద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకత్వంలోబాధ్యతలు నిర్వర్తిస్తూ ఉలమాల మరియు ఇస్లాం యొక్క అనేక సమస్యలపై పోరాడుతూ ఉంటారు అలాంటి మంచి వ్యక్తి నాయకుడుఇలా హఠాత్ మరణం చెందడం చాలా బాధాకరం వారి మరణం పట్ల చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము

# కాలుజారి చెరువులో పడిన వ్యక్తి మృతి



అక్షర విజేత మోమిన్ పెట్ ప్రతినిధి ఈరోజు ఉదయం 11 గంటలకు టేకులపల్లి గ్రామం నందు మన్నే రాములు వయసు 53 సంవత్సరాలు కులము బిసి యాదవ్ లేబర్ పని నిమిత్తము ఇంటి నుండి వెళ్లగా చెరువు యొక్క అలుగు దాటుతున్న క్రమంలో జారి నీళ్లలో పడి ఆకస్మికంగా పడడం వల్ల ఈతరాక మునిగి చనిపోవడం జరిగింది ఈ విషయంలో అతని భార్య అయినటువంటి మన్నే లక్ష్మి వైఫ్ ఆఫ్ రాములు వయసు 45 సంవత్సరాలు చే ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది

# మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ

**- మండలపార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు , బ్లాక్ అధ్యక్షుడు , యడ్ల జగన్మోహన్ రెడ్డి**



అక్షర విజేత నర్సంపేట / ఖానాపురం మండలం గొల్లగూడెం తండాకు చెందిన
గుగులోతు కిషన్ ను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్టు ఖానాపురం మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు,బ్లాక్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్లగూడెం తండా పరిధిలో గతంలో కొత్తపోడు కొట్టుకున్న పేదల భూములు సాగుచేసుకోకుండా అడ్డుపడి, తన కుటుంబ సభ్యులకు, తన బంధువులకు సర్వే చేపించి, పట్టాలు ఇప్పించాడన్నారు. అలాగే దొంగ కాగితాలు సృషించి, బెదిరించి భూములు లాక్కోవాలని ప్రయత్నం చేశాడు. ఇలాంటి పనులు మానుకోవాలని, పద్దతి మార్చుకోవాలని మండలపార్టీ పక్షాన హెచ్చరించినా, అతని ప్రవర్తనలో మార్పు రాకపోగా, అతని ఆగడాలు రోజురోజుకు శృతి మించడంతో కాంగ్రెస్ పార్టీనుండి బహిష్కరిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఏమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రతిష్టకు భంగం కలిగించే ఇలాంటి వ్యక్తులు పార్టీలో ఉంటే ప్రమాదమని గ్రహించి ఇతనిని బహిష్కరిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీకిగాని, దొంతి మాధవరెడ్డి కి చెడ్డపేరు తీసుకువచ్చేవారిని, అలాంటి వారికి సహకరించే వారిని సహించేది లేదని, వారికికూడా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com